🌿మహనీయుల మాట🌿

పిలిచే హృదయం కన్నా
తలిచే హృదయం గొప్పది
ఎందుకో తెలుసా
పిలిచే హృదయంలో
అవసరం ఉంటుంది
తలిచే హృదయంలో అభిమానం
ఉంటుంది

RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దినపత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్)
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక 14 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | సోమవారం | జూలై 13, 2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


## పవన్‌కల్యాణ్‌కు శస్త్ర చికిత్స.. పరామర్శించిన చంద్రబాబు



**అమరావతి, జూలై 12:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను సీఎం చంద్రబాబు నాయుడు ముంబాయిలో పరామర్శించారు. భుజం నొప్పితో బాధపడుతున్న పవన్‌కల్యాణ్ శనివారం ముంబాయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్

మిగతా2లో...

## విజయవాడలో ఏడు ప్రయివేట్ ట్రావెల్స్ బస్సులు అగ్నికి ఆహుతి



**హైదరాబాద్ , జూలై 12:**నగరంలోని ఆటోనగర్‌లో ఆదివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఏడు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. మరమ్మతుల కోసం

మిగతా2లో...

## క్షిపణుల తయారీలో ప్రైవేట్ సంస్థలు

● కేంద్రంలోని మోడీ సర్కారు పన్నాగాలు ● తొలి దశలో అస్త్ర మార్క్-2 క్షిపణులు ! ● ఉత్పత్తి లక్ష్యాల భారం పేరిట బీడీఎల్ నిర్వీర్యం ● రక్షణ ఉత్పత్తుల డిమాండ్ పెరగడంతో కొత్త వ్యూహమంటూ అడ్డదారి ● బరిలో ఐకామ్, అదానీ, ఫోర్జ్, టాటా, మహీంద్రా ● మున్ముందు దేశభద్రతకు ముప్పే : రక్షణశాఖ మాజీ సైన్యాధిపతులు



2లో

# కొత్త ఓటర్లకు మరో పరీక్ష

**- తల్లిదండ్రుల సర్ వివరాలు కోరుతున్న ఈసీ ఆన్‌లైన్ పోర్టల్**

నిబంధనలు మార్చకుండానే ఫారం -6లో కొత్త షరతులు

కేంద్ర అధికారిక నోటిఫికేషన్ లేకుండానే మార్పులు

రాష్ట్రాలను బట్టి ఫారాల్లో మార్పులు చేస్తున్నారని సందేహాలు

పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న మాజీ ఎన్నికల అధికారులు



2లో

## కన్నీటి వీడ్కోలు



మైసూరులో అధికారిక లాంఛనాలతో జానకమ్మ అంత్యక్రియలు పూర్తి

అంతిమయాత్రలో భారీగా పాల్గొన్న అభిమానులు

**మైసూరు, జూలై 12:** గానకోకిల ఎస్. జానకి అంత్యక్రియలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. కర్నా టక ప్రభుత్వం జానకమ్మ అంత్యక్రియలను మైసూరులో అధికారిక లాంఛనాలతో జరిపించింది. ఆమె అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు. జానకమ్మ కోరిక మేరకు కణియనహుండి ఫామ్‌హౌస్‌లో కుటుంబ సభ్యులు దహన సంస్కారాలు జరిపించారు. అభిమాని ఫామ్ హౌస్ లో అంత్యక్రియలు హెచ్.డి. కోటే తాలూకాలోని కనియనహుండి గ్రామంలో ఉన్న ఒక వ్యవసాయ క్షేత్రంలో సాయంత్రం జానకి అంత్యక్రియలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ

మిగతా2లో...

# బీఆర్ఎస్ దెబ్బతో సర్కార్ గోదారి బాట..

● కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పరుగులు పెట్టిస్తున్న కేటీఆర్

● నేడు దేవాదులకు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్

● నీటి విడుదలపై ప్రశ్నిస్తుండటంతో సర్కార్ ఉక్కిరిబిక్కిరి



**వరంగల్, జూలై 12:** బీఆర్ఎస్ దెబ్బతో కాంగ్రెస్ ప్ర భుత్వం దిగొచ్చింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నెల 5న కన్నెపల్లిలో పర్యటించడం, గోదావరిలో నీళు ్లన్నప్పటికీ రేవంత్‌రెడ్డి సర్కార్ ఉద్దేశపూర్వకంగానే దిగువకు విడిచిపెడుతున్నదనే విషయాన్ని కుండ బద్ధలు కొట్టినట్టు వెల్లడించడంతో ప్రభుత్వ పెద్దలు ఎట్టకేలకు గోదారి బాట పట్టారు. కానీ, కన్నెపల్లికి వెళ్లి గోదావరిని పరిశీలిస్తే తమ సర్కార్ నవ్వుల పాలవుతుందన్న భయంతో సోమవారం దేవాదుల ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించనున్నారు. ఐదు నెలల క్రితం బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు దేవాదుల ప్రాజెక్టులో భాగమైన దేవన్నపేట పంప్‌హౌస్‌ను పరిశీలించినప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇదేవిధం గా వ్యవహరించింది. వరిరైతులను ఆదుకునేందుకు వెంటనే దేవాదుల పంపులను ఆన్ చేయాలని ఆ పర్యటన సందర్భంగా హరీశ్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడంతో మరుసటి రోజు తెల్లారే

మిగతా2లో...

## కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధణలో ప్రభుత్వం విఫలం: బిజెపి చీఫ్

**హైదరాబాద్, జూలై 12:** కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన ఆదివారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ప్రభుత్వ చేతగానితనం వల్లే ఉత్తర తెలంగాణకు సాగు, తాగు నీరు అందడం

మిగతా2లో...



## ఆర్ అండ్ బీ దేశంలోనే నెంబర్ వన్



గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత : రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హ్యామ్ (హెచ్‌ఏఎం) పథకం బీటీ రోడ్ల నిర్మాణం, నార్కట్‌పల్లి -మునుగోడు రైల్వే ఓవర్‌బ్రిడ్జి పనులకు శంకుస్థాపన

**యాదగిరిగుట్ట, జూలై 12:** రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖను అన్ని రంగాల్లో నెంబర్‌వన్ స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తానని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం యాద్రాది భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి వద్ద సుమారు రూ.358 కోట్లతో హ్యామ్ (హెచ్ ఏఎం) పథకం కింద చేపట్టనున్న పలు బీటీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అంతకుముందు రాయగిరి నుంచి వంగపల్లి గ్రామం వరకు దాదాపు వెయ్యి కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే, నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లిలో

మిగతా2లో...

## పట్టిసీమకు నీళ్లు వదిలేందుకే మేడిగడ్డపై కుట్ర

● గురువు చంద్రబాబుకు రేవంత్ రెడ్డి గురుదక్షిణ ● ఇగో పక్కన పెట్టి తెలంగాణ రైతులను ఆదుకోండి ● ఎన్టీపీసీతో పాటు హైదరాబాద్‌కు తాగునీటి కష్టాలు తప్పవు : మాజీ మంత్రి హరీశ్‌రావు హెచ్చరిక



**హైదరాబాద్, జూలై 12:** పట్టిసీమకు నీళ్లు వదిలేందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత రెండేండ్లుగా మేడిగడ్డకు మరమ్మత్తు చేయకుండా తాత్సారం చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోటార్లు బంద్ పెట్టి, నీళ్లను కిందకు వదిలేస్తూ ఆంధ్రా ఆయకట్టుకు మేలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎల్‌నినో కరువు పరిస్థితుల్లో ప్రతి నీటి చుక్కా ముఖ్యమని నిపుణులు చెబుతున్న మాటలను సీఎం ఖాతరు చేయడం లేదన్నారు. ప్రస్తుతం గోదావరిలో పారుతున్న 50 వేల క్యూసెక్కుల వరదను కన్నెపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల ద్వారా ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. దేవాదులలో 10 మోటార్లు ఉంటే 4 మాత్రమే నడుపుతూ.. 2,500 క్యూసెక్కులు ఎత్తాల్సిన చోట కేవలం 1,200 క్యూసెక్కులు మాత్రమే ఎత్తుతున్నారని ఆరోపించారు. ఫలితంగా వరంగల్, ధర్మసాగర్, పాలకుర్తిల్లో 75 శాతం చెరువులు ఎండిపోయాయని ఆందోళన

మిగతా2లో...

## విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్
- జగిత్యాలలో కేంద్రీయ విద్యాలయానికి భూమిపూజ



2లో

# కొత్త ఓటర్లకు మరో పరీక్ష

**న్యూఢిల్లీ,జూలై 12:** కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే వారి కోసం ఉపయోగించే ఫారం-6లో ఎన్నికల సంఘం (ఈసీ) కొర్రీ పెట్టింది. ఎలాంటి చట్టపరమైన సవరణలు లేకుండా, నిబంధనలను మార్చకుండా కొత్త డిక్లరేషన్‌ను చేర్చింది. ఆ ఫారంలో దరఖాస్తుదారుడితో పాటు వారి తల్లిదండ్రుల పేర్లు, 2002 ఓటర్ల జాబితాలో వారి పేర్లు ఉన్నాయా లేదా అనే వివరాలు భర్తీ చేయాలని కోరుతున్నది. అయితే ఈ మార్పునకు అవసరమైన చట్టబద్ధ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం అనుసరించలేదనే ఆరోపణలు వినిపిస్తున్నా యి. దీనిపై ఓ ఆంగ్ల దినపత్రిక ప్రధాన కథనాన్ని ప్రచురించింది. ఫారం -6 ను 18 ఏండ్లు పూర్తి చేసుకున్న వారు, భారత పౌరసత్వం పొందిన వారు, గతంలో ఓటరు జాబితా నుంచి పేరు తొలగించబడిన వారు మళ్లీ నమోదు చేసుకోవడానికి ఉపయోగిస్తారు. అయితే కొత్త ఓటర్లను ఆదిలోనే కట్టడి చేసే ప్రక్రియలో భాగంగా కేంద్రం ఆ దరఖాస్తులో కొత్త సమాచారాన్ని కోరుతోంది. కేంద్ర ఎన్నికల సంఘం తన 'ఈసీఐనెట్' ఆన్‌లైన్ పోర్టల్‌లో ఫారం-6 నింపే సమయంలో 'జె', 'కె' విభాగాల మధ్య కొత్త డిక్లరేషన్ భాగాన్ని చేర్చారు. ఇందులో దరఖాస్తుదారుడు.. 1.నా పేరు గత సర్ ఓటర్ల జాబితాలో ఉంది, 2. నా తండ్రి, తల్లి, తాత, అమ్మమ్మ పేరు గత సర్ జాబితాలో ఉంది. 3. నా పేరు గానీ, నా తల్లిదండ్రుల పేరు గాన్ గత సర్‌లో లేదు అంటూ ఈ మూడు ఎంపికల్లో ఒకదానిని తప్పనిసరిగా ఎంచుకోవాల్సి వస్తోంది. మొదటి రెండు ఎంపికల్లో ఏదైనా ఎంచుకుంటే.. సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గం, పోలింగ్ బూత్ నంబర్, సీరియల్ నంబర్ వంటి వివరాలను కూడా నమోదు చేయాలని పోర్టల్ కోరుతోంది. అయితే, ఈ వివరాలు లేకపోతే మూడో ఎంపికను మాత్రమే ఎంచుకునే అవకాశం ఉంది. కానీ అలా ఎంపిక చేస్తే తర్వాత ఏమవుతుందనే విషయంపై పోర్టల్ ఎలాంటి వివరణ లేదు.ఆన్‌లైన్ ఫారం-6లో ఈ కొత్త డిక్లరేషన్ కనిపిస్తున్నప్పటికీ... అదే పోర్టల్‌లో డౌన్‌లోడ్ చేసుకునే ప్రింటెడ్ ఫారం-6లో మాత్రం ఈ కొత్త భాగం లేకపోవడం గమనార్హం. ఈ కొత్త నిబంధన బీహార్, అసోం మినహా సర్ పూర్తయిన, ప్రస్తుతం కొనసాగుతున్న ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలన్నింటిలో కనిపిస్తున్నది. ఈ మార్పులు సర్ ప్రక్రియతో అనుసంధానమై ఉన్నాయి. గతేడాది నుంచి దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో (యూటీలు) జరిగిన సర్‌లో 5.58 కోట్ల మంది పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించబడిన విషయం తెలిసిందే. ఇందులో ఒక్క పశ్చిమ బెంగాల్‌లో 27 లక్షలకుపైగా ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయి. దీంతో వారి పిల్లల ఓటరు నమోదుపై కూడా ఆ ప్రభావం కనిపిస్తుంది. ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950లోని సెక్షన్-28 ప్రకారం ఓటరు నమోదు నిబంధనల్లో మార్పులు చేయడానికి కేంద్ర ప్రభుత్వమే అధికారిక గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలి. ఈసీతో సంప్రదించిన తర్వాత కేంద్ర న్యాయశాఖ ఈ మార్పులను ప్రకటించాల్సి ఉంటుంది. ఫారం-6 కూడా ఎన్నికల నమోదు నిబంధనలు, 1960 (రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్) కింద ఉన్న చట్టబద్ధ ఫారం.అందువల్ల అందులో మార్పులు చేయాలంటే కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఒదేనని ఎన్నికల సంఘం మాజీ అధికారులు చెబుతున్నారు. "చట్టంలో, నిబంధనల్లో సవరణ లేకుండా ఎన్నికల సంఘం స్వయంగా ఫారం-6లో మార్పులు చేయడానికి అధికారం లేదు. ఫారంలో ఎక్కడైనా ఒక కామా (,) కూడా ఈసీ తనంతట తాను జోడించలేదు" అని ఇద్దరు మాజీ సీనియర్ ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. దీనికి ఉదాహరణగా 2021లో ఆధార్ సంఖ్యను ఓటరు నమోదులో చేర్చేందుకు పార్లమెంట్ చట్ట సవరణ చేసిన తర్వాత, 2022 జూన్‌లో కేంద్ర న్యాయశాఖ అధికారిక నోటిఫికేషన్ ద్వారా ఫారం-6లో మార్పులు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తున్నారు.అయితే ప్రస్తుత మార్పులపై ఎన్నికల సంఘం నుంచి స్పందన రావాల్సి ఉంది. దీనిపై స్పందించేందుకు కేంద్ర న్యాయశాఖ కార్యదర్శి అందుబాటులోకి రాలేదు. ఈ పరిణామం నేపథ్యంలో చట్టబద్ధ సవరణలు లేకుండానే ఆన్‌లైన్ ఫారం-6లో కొత్త వివరాలు కోరడం రాజ్యాంగం, పరిపాలనా పరంగా సమంజసమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# బీఆర్‌ఎస్ దెబ్బతో సర్కార్ గోదారి బాట..

(మొదటి పేజీ తరువాయి)

(ఫిబ్రవరి 22న) సీఎం రేవంత్‌రెడ్డి ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని దేవాదులలో పర్యటించారు. నిలదీస్తే కానీ కదలరా?రైతుల కష్టాలను దూరం చేయాలని బీఆర్‌ఎస్ అడిగితే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం కదిలే పరిస్థితి లేదని జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. గోదావరి నీటి వినియోగ అంశమే ఇందుకు ఇందుకు తాజా నిదర్శనం. ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది తీవ్ర ప్రతికూల పరిస్థితులు ఏర్పడటంతో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నెల 5న జయశంకర్-భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రధాన భాగమైన కన్నెపల్లి పంప్‌హస్ వద్ద గోదావరి నీటి లభ్యతను పరిశీలించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ రైతు వ్యతిరేక వైఖరిని కేటీఆర్ తూర్పారబట్టారు. దీంతో ఉక్కిరి బిక్కిరైన రేవంత్‌రెడ్డి.. స్వయంగా మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి, గోదావరిలో నీళ్ల ఉన్నాయని అనివార్యంగా ఒప్పుకోవాల్సి వచ్చింది. కానీ, మేడిగడ్డ బరాజ్ కుంగుబాటును సాకుగా చూపుతూ నీళ్ల ఎత్తిపోయబోమని తేల్చిచెప్పారు. దీంతో కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోయాలని కాళేశ్వరం పరీవాహక ప్రాంతంలోని రైతులతోపాటు రిటైర్డు ఇంజినీర్లు, తెలంగాణ మేధోసమాజం నుంచి ప్రభుత్వంపై ఒత్తిడి అధికమైంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ పెద్దలు గోదావరిని పరిశీలించేందుకు దేవాదులకు పయనమవుతున్నారు. **నాడు హరీశ్.. నేడు కేటీఆర్** రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి బీఆర్‌ఎస్ అడుగడుగునా ముచ్చెమటలు పట్టిస్తున్నది. గోదావరిలో నీరున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే రైతులకు సాగునీటి కష్టాలు తెచ్చిపెడుతున్నదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఫిబ్రవరి 21న దేవన్నపేట పంప్‌హౌస్‌ను పరిశీలించి దుయ్యబట్టడంతో ఆ మరుసటి రోజే సీఎం రేవంత్‌రెడ్డి గోదావరి తీరంలోని దేవాదుల ప్రాజెక్టు పనితీరుపై సమీక్ష నిర్వహించాల్సి వచ్చింది. ఇదేవిధంగా కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద దాదాపు 1 లక్ష క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నదని, అయినప్పటికీ సీఎం రేవంత్‌రెడ్డి తన గురువు కండ్లల్లో ఆనందం కోసమే గోదావరి నీటిని దిగువకు వదిలిపెడుతున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నెల 5న ధ్వజమెత్తారు. ఆ నీటిని ఎత్తిపోయకుంటే వేలాదిగా తరలివచ్చి కన్నెపల్లి పంపులను ఆన్ చేస్తామని అల్టిమేటం జారీచేయడంతో కాంగ్రెస్ సర్కార్ నష్టనివారణ చర్యలకు ఉపక్రమించింది. దీనిలో భాగంగానే సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి గోదావరి నీటిపారుదల, వరద ప్రవాహం, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లు, కన్నెపల్లి పంప్‌హౌస్ తదితర అంశాలపై నోరు విప్పారు. ఈ నేపథ్యంలో తక్షణ ఉపశమన చర్యగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీతక్క తదితరులు సోమవారం దేవాదుల వద్ద గోదావరి నీటి ప్రవాహాన్ని పరిశీలించనున్నారు.

# ఆర్ అండ్ బీ దేశంలోనే నెంబర్ వన్

(మొదటి పేజీ తరువాయి)

రూ.76 కోట్లతో నిర్మించనున్న నార్కట్‌పల్లి--మునుగోడు సేతుబంధు (సీఆర్‌ఐ) రైల్వే ఓవర్‌బ్రిడ్జి (ఆర్‌ఓబీ) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడుతూ.. మెరుగైన రహదారులు, వంతెనలు, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షితమైన రవాణా వ్యవస్థను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అదే క్రమంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తూ మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. అభివృద్ధి పనులు పూర్తయ్యితే ఆలేరు నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలు మరింత మెరుగుపడ్తాయని అన్నారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, మరిన్ని అభివృద్ధి పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. నల్లగొండ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రోడ్లు, సాగునీరు, వ్యవసాయం, తదితర రంగాల్లో భారీ పెట్టుబడులు పెట్టి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రైతులు ఎక్కువ స్థాయిలో ధాన్యం పండిస్తున్నారని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలోనే ధాన్యం అత్యధికంగా పండించిన జిల్లా నల్లగొండ జిల్లా అని అన్నారు. నార్కట్‌పల్లి--మునుగోడు రహదారి అభివృద్ధి పనుల్లో స్థానిక రైతుల భూములకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను సైతం దశలవారీగా పూర్తి చేస్తామని చెప్పారు. రూ.600 కోట్లతో హ్యాం రోడ్లను, రూ.4000 కోట్లతో రాష్ట్రంలో అన్ని రోడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 2028లో ఎస్ఎల్బీసీ సొరంగ మార్గం పూర్తి చేసి నార్కట్‌పల్లి మండల ప్రజలకు తాగు, సాగు నీరు అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ వేముల వీరేశం, బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి, కలెక్టర్ బి.చంద్రశేఖర్, సేతు బందు సీఆర్‌ఐఎఫ్ చీఫ్ వసంతనాయక్, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్‌ఈ శ్రీధర్ రెడ్డి, నల్లగొండ ఆర్డీవో అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# పట్టిసీమకు నీళ్లు వదిలేందుకే మేడిగడ్డపై కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు.మొన్నటి వరకు గోదావరిలో నీళ్లే లేవని అబద్ధం చెప్పిన సీఎం... పారుతున్న గోదావరిని లైవ్ లో చూపించగానే మాటమార్చి కొత్త పల్లవి ఎత్తుకున్నారని ఎద్దేవా చేశారు. మేడిగడ్డ గేట్లు మూయకుండా కన్నెపల్లి మోటార్లు ఎలా నడుపుతారంటూ అవగాహన లేకుండా మాట్లాడుతున్నా రని దుయ్యబట్టారు.2028లో 28 లక్ష?లు, 2025లో 15లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా భద్రాచలానికి ఎలాంటి ముప్ప జరగలేదని గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్ల రెండు బ్యారేజీల్లో మొత్తం 8 టీఎంసీలంటే దాదాపు 80 వేల క్యూసెక్కుల నీరు మాత్రమే నిల్వ ఉంటుందని చెప్పారు. ఇదే విషయాన్ని తెలంగాణ రిటైర్డ్ ఇంజినీర్లు చెబితే సీఎం జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. నిన్నటి దాకా నిపుణుల కమిటీ, రిటైర్డ్ ఇంజినీర్లు అని చెప్పిన సీఎం.. ఇప్పుడు నీళ్లు ఎత్తమని టెక్నికల్ సూచన చేయగానే వారిని జైల్లో పెడతామని బెదిరిస్తున్నారని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏనాడూ రిటైర్డ్ ఇంజనీర్లు మేడిగడ్డ సాధ్యం కాదని చెప్పలేదని గుర్తు చేశారు. మిడ్ మానేరుకు నేరుగా నీళ్లు తీసుకెళ్లడం కష్టం కాబట్టి, వరస బ్యారేజీలు కట్టి ఎల్లంపల్లి ద్వారా తీసుకెళ్లమని జస్టిస్ ఘోష్ కమిషన్‌కు అఫిడవిట్ ఇచ్చారని పేర్కొన్నారు. ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులు రూ. 8.5 కోట్ల ఖర్చుతో కాపర్ డ్యాం కట్టడం ద్వారా నీళ్లు ఎల్లంపల్లికి తీసుకువెళ్లొచ్చంటూ ప్రభుత్వానికి లేఖ రాశారని తెలిపారు. దాన్ని వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.మేడిగడ్డపై రిపోర్ట్ ఇచ్చిన ఎన్డీఎస్‌ఏ చైర్మెన్ చంద్రశేఖర్ అయ్యర్, అతుల్ జైన్‌ల హయాంలోనే పోలవరం కాపర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్ ఆరు సార్లు కొట్టుకుపోవడం వల్ల రూ.7 వేల కోట్లకు పైగా నష్టం జరిగిందన్నారు. అలాంటి వారికి ప్రమోషన్లు ఇచ్చి ఇక్కడకు పంపితే మేడిగడ్డ 3 పిల్లర్ల కుంగుబాటుపై రిపోర్టులు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. హిట్లర్ తనకు ఆదర్శం అన్న రేవంత్ రెడ్డి, అదే హిట్లర్ తరహాలో హంతక భాష మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇగోలకు, పంతాలకు పోయి రైతుల పంటలను ఎండబెట్టొద్దని విజ్ఞప్తి చేశారు. తక్షణమే కన్నెపల్లి, దేవాదుల మోటార్లను పూర్తిస్థాయిలో ఆన్ చేసి రాష్ట్రాన్ని కరువు బారి నుంచి కాపాడలని సూచించారు. లేదంటే ఎన్టీపీసీ, సింగరేణితో పాటు హైదరాబాద్‌కు తాగునీటికి కష్టాలు తప్పవన్నారు. అదే జరిగితే ఎండిన ప్రతి పంటకు, రాలిన ప్రతి రైతు కన్నీటి బొట్టుకు తెలంగాణ సమాజం సీఎంను దోషిగా నిలబెడుతుందని హెచ్చరించారు.

# పవన్‌కల్యాణ్‌కు శస్త్ర చికిత్స.. పరామర్శించిన చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

అంబానీ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్నారు.ఏపీ సీఎంతో పాటు మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్ తదితరులు పరామర్శించారు.అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ గత కొంతకాలంగా కుడి భుజం నొప్పితో బాధపడుతున్న పవన్‌కల్యాణ్ వైద్య నిపుణుల సూచనల మేరకు చేయించుకున్న ఆపరేషన్ విజయవంతమైందన్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రెండువారాల విశ్రాంతి అనంతరం పవన్‌కల్యాణ్ విధుల్లో పాల్గొంటారని వివరించారు. ఎడమ భుజానికి కూడా ఆపరేషన్ అవసరమా? కాదా? అని వైద్యుల సూచన మేరకు జరుగుతుందన్నారు.

# విజయవాడలో ఏడు ప్రయివేట్ ట్రావెల్స్ బస్సులు అగ్నికి ఆహుతి

(మొదటి పేజీ తరువాయి)

మెకానిక్ షెడ్‌లో నిలిపి ఉంచిన బస్సులకు మంటలు అంటుకోవడంతో ఈ ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే, ఆటోనగర్‌లోని ఓ మెకానిక్ షెడ్‌లో మరమ్మతుల కోసం ఒక బస్సును నిలిపారు. ఆ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చూస్తుండగానే పక్కన పార్క్ చేసి ఉన్న మిగతా ఆరు బస్సులకు కూడా మంటలు వేగంగా వ్యాపించాయి. పెద్ద ఎత్తున అగ్నికీలలు ఎగిసిపడటాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే మూడు ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలు జరగకపోవడంతో అధికారులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే, ఏడు బస్సులు పూర్తిగా దగ్ధమవడంతో భారీ ఆస్తి నష్టం వాటిల్లింది.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందా లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

# క్షిపణుల తయారీలో ప్రైవేట్ సంస్థలు

**న్యూఢిల్లీ, జూలై 12:** కేంద్రంలోని మోదీ సర్కార్ భారత రక్షణ ఉత్పత్తుల విధానంలో కీలక మార్పులు చేయబోతున్నది! క్షిపణుల తయారీ ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు కేంద్రం రంగం సిద్ధం చేసింది. డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన 'అస్త్రా మార్క్-2' క్షిపణి తయారీ కోసం ప్రైవేట్ సంస్థల నుంచి బిడ్లను ఆహ్వానించే అవకాశముందని, దీనికి ఇండోనేషియా ఆసక్తి కనబర్చినట్టు జాతీయ మీడియాలో వార్తా కథనాలు వెలువడ్డాయి.ఐకామ్, అదానీ, భారత్ ఫోర్జ్, టాటా గ్రూప్, మహీంద్రా గ్రూప్ నుంచి బిడ్లు దాఖలయ్యే అవకాశముందని తెలిసింది. యుద్ధ విమానాలు, డ్రోన్లు, ఫిరంగి, నౌకాదళ ప్లాట్‌ఫామ్ వంటి రంగాల్లో భారత్ ఇప్పటికే ప్రైవేట్ భాగస్వామ్యాన్ని అనుమతించింది. క్షిపణుల రంగాన్ని కూడా ప్రైవేట్ కంపెనీలకు అప్పగించటం ద్వారా, అస్త్రా మార్క్-2 మొదటి ప్రైవేట్ తయారీ క్షిపణి అవుతుందని వార్తా కథనాలు వెలువడ్డాయి.

# కన్నీటి వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశాల మేరకు పూర్తి అధికారిక లాంఛనాలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. జానకి కుమారుడు మురళీకృష్ణ ఈ ఏడాది జనవరిలోనే మరణించడంతో ఆమె మనవరాలు అప్సర దహన సంస్కార కార్యక్రమాలు నిర్వహించారు. కనియనహుండి గ్రామంలోని జానకి అభిమాని నవీన్‌కు చెందిన వ్యవసాయ క్షేత్రంలో ఈ అంత్యక్రియలు జరిగాయి. **భావోద్వేగానికి గురైన అభిమానులు** ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మహారాజా కాలేజ్ మైదానంలో సినీ ప్రముఖులు, సంగీత దర్శకులు, కళాకారులు, వేలాది మంది అభిమానులు ఆమెకు కన్నీటి వీడ్కోలు పలుకుతూ నివాళులర్పించారు. అంతిమ సంస్కారాల కోసం ఆమె భౌతికకాయాన్ని హెచ్.డి. కోటె తాలూకాలోని కనియనహుండి తోటలోకి తరలించారు. అక్కడ కాసేపు అభిమానుల సందర్శనార్థం భౌతికకాయాన్ని ఉంచారు. మధ్యాహ్నం 3:05 గంటలకు అంతిమ యాత్ర ప్రారంభమైంది. ఆమె కుటుంబ సభ్యులు, పోలీసులు, అధికారులు వాహనాల్లో వెంట వెళ్లారు. తమ అభిమాన గాయనికి చివరిసారిగా అభిమానులు దారి పొడవునా నీరాజనం పట్టారు. పోలీసులు భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు.

# కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధణలో ప్రభుత్వం విఫలం: బిజెపి చీఫ్

(మొదటి పేజీ తరువాయి)

లేదని ఆయన మండిపడ్డారు. ఎన్‌డిఎస్‌ఏ నివేదికలను పట్టించుకోకుండా మూడు వర్కింగ్ సీజన్లను వృథా చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టి తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీల పునరుద్ధరణ పనులు ఆలస్యం కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి నుంచి 200 టిఎంసిల నీటిని వనియోగించుకునే అవకాశం కోల్పోయిందని ఆయన విమర్శించారు. ఎన్‌డిఎస్‌ఏ సమగ్ర పరిశీలన చేసి, సాంకేతికతను పరిశీలించి, పునరుద్ధరణకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా చేసిన సూచనలను పెడచెవిన పెట్టారని ఆయన విమర్శించారు. ముందే పునరుద్ధరణ పనులు చేపట్టి ఉంటే ఉత్తర తెలంగాణలో సుమారు ఇరవై నుంచి ఇరవై ఐదు లక్షల ఎకరాలకు నీరు అందేదని, హైదరాబాద్‌కూ తాగు నీటి సమస్య ఉండేది కాదని ఆయన తెలిపారు.విజిలెన్స్ నివేదికను బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పినాకిని చంద్ర ఘోష్ కమిషన్ ముందు రాష్ట్ర ప్రభుత్వం తన వాదనను సక్రమంగా వినిపించడంలో విఫలమైందని ఆయన తూర్పారపట్టారు. పంప్ హౌస్‌లు, టన్నెల్లు, రిజర్వాయర్లతో సహా మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. రూ. 1.30 లక్షల కోట్ల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరంపై సమగ్ర విచారణ జరిపించేందుకు ఎందుకు వెనుకాడుతున్నారని రాంచందర్ రావు తన లేఖలో ప్రశ్నించారు.

# విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**జగిత్యాల, జూలై 12:**విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రం సమీపంలోని చలగల్ వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలో కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి మంత్రి ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కేంద్రీయ విద్యాలయం కోసం వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలోని ఐదు ఎకరాల విలువైన భూమిని కేటాయించినట్టు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, జగిత్యాల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో అండగా ఉంటామని అన్నారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ.. కేంద్రీయ విద్యాలయాలు నాణ్యమైన విద్యకు చిరునామాగా నిలుస్తున్నాయని చెప్పారు. జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయడం జిల్లాకు గొప్ప అవకాశమని, త్వరలో తాత్కాలిక భవనంలో తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరో ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ?ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. జిల్లాకు కేంద్రీయ విద్యాలయం రావడం గర్వకారణమని, విద్యాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అన్నారు.

RNI - TELTEL/2023/87644

## ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగింపు





**ఖానాపూర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా ఖానాపూర్ మున్సిపాలిటీ 11వ వార్డులో భగత్‌సింగ్ యూత్ షెడ్‌లో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. కౌన్సిలర్ రాజురా సత్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నరేంద్రనాథ్ స్వయంగా ఓటర్ నమోదు ఫారాన్ని నింపి సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు ఎనుగందుల నారాయణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, ఓటరు జాబితాలో తమ వివరాలను సక్రమంగా పరిశీలించి తప్పులు ఉంటే వెంటనే సరిచేయాలని సూచించారు. పేరు, చిరునామా, వయస్సు, లింగం, ఫోటో వంటి వివరాలు సరైనవిగా ఉండేలా చూసుకోవాలని, సందేహాలుంటే బీఎల్‌ఓలు లేదా సంబంధిత అధికారుల సహాయం తీసుకోవాలని కోరారు. ఓటర్ల సౌకర్యార్థం విద్యానగర్ గణేష్ మండపంలో సహాయ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అక్కడ బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు అందుబాటులో ఉండి ఫారాలు నింపడంలో సహాయం చేస్తారని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.

# ఎస్ఐఆర్ పై బీఆర్ఎస్ అవగాహన సదస్సు, హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు





**కరీంనగర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. నగరంలోని రాజశ్రీ గార్డెన్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఏజెంట్లతో విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ, ఒక్క ఓటు కూడా గల్లంతు కాకుండా బీఎల్ఏలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి పది బూత్‌లకు ఒక ఇన్‌ఛార్జిని నియమించి సమస్యలు తక్షణమే పరిష్కరించేలా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బీఎల్ఏలకు ప్రత్యేక అవగాహన కల్పించి, అవసరమైన పుస్తకాలు, గుర్తింపు కార్డులు అందజేశారు. అదే రోజు కిసాన్ నగర్, చింతకుంటలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసి కమలాకర్ ప్రారంభించారు. ఎన్నికల కమిషన్ గడువులోగా ఓటర్ల నమోదు పూర్తి చేయడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు కేవలం 14 శాతం మాత్రమే సవరణ పూర్తయిందని, జూలై 24లోపు మిగిలిన ప్రక్రియను ముగించాల్సి ఉందని తెలిపారు. ఆన్‌లైన్ సర్వర్లు సరిగా పనిచేయక ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున, పార్టీ స్వయంగా రంగంలోకి దిగి 10 కేంద్రాల ద్వారా ఆఫ్‌లైన్‌లో ఉచిత సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమాల్లో పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రమణ, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ చైర్మన్ రవీందర్ సింగ్, కార్పొరేటర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


## ఎస్టియు టీఎస్ లో వందమంది ఉపాధ్యాయుల చేరిక





**కాగజ్‌నగర్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో తెలంగాణ పిఆర్టియు నుండి వందమంది ఉపాధ్యాయులు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టియు టీఎస్ లో చేరారు. కాగజ్‌నగర్‌లో జరిగిన రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రత్యేక సమావేశంలో ఈ చేరిక జరిగింది. ఖానాపూర్, కడం మండల ఎస్టియు శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు టి. గంగాధర్, శ్యామ్ కృష్ణ ప్రసాద్, సన్నపురి బాలాజీ, డి. రాజన్నలు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఎస్టియు రాష్ట్ర శాఖ చేస్తున్న పోరాటం, సంక్షేమ కార్యక్రమాలు ఇతర సంఘాల ఉపాధ్యాయులను ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు సదానంద్ గౌడ్ నాయకత్వం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ విలక్షణ శైలి, నిర్మల్ జిల్లా నాయకత్వం భూమన్న యాదవ్--లక్ష్మణ్ కృషి ఉపాధ్యాయుల మన్ననలు పొందుతున్నాయని, సంఘ ఔన్నత్యం మరింత పెరగాలని నాయకులు ఆకాంక్షించారు.

## ఘనంగా నిత్య ఆరాధన స్తోత్రమాల పుస్తకావిష్కరణ



**కరీంనగర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భాగ్యనగర్ సద్గురు సాయి యోగ కేంద్రం యోగాచార్యులు రాళ్ల బండి శంకర్ ప్రసాద్ రెడ్డి రచించిన నిత్య ఆరాధన స్తోత్రమాల పుస్తకాన్ని మాంటిసోరి స్కూల్‌లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక గాయకుడు, ప్రపంచ రికార్డుదారుడు భల్లపూడి రాంప్రసాద్ శర్మ మాట్లాడుతూ ప్రతి హిందూ ఇంట్లో ఈ పుస్తకం ఉండాలని అభిలాషించారు. సభాధ్యక్షుడు డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి రచయితను రత్నాల బండిగా అభివర్ణిస్తూ, భక్తకోటి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఆధ్యాత్మిక గురువు నర్సింగరావు, జాతీయ పురస్కార గ్రహీత నలమాచు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పి. వెంకటేష్ తదితరులు మాట్లాడుతూ కలియుగంలో నామస్మరణకు మించిన ఆయుధం లేదని, ఈ గ్రంథం మానసిక శాంతి, ఆరోగ్యం, భక్తిని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. రచయిత శంకర్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, తన తండ్రి ఆశీస్సులతో ఈ పుస్తకాన్ని రచించానని, ప్రతి ఒక్కరికీ దైవభక్తి, ఆయురారోగ్యం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాళ్ల బండి శశికళ రెడ్డి, లయన్ నరహరి లక్ష్మారెడ్డి, లయన్ బండ కిషన్ రెడ్డి, సద్గురు సాయి యోగ కేంద్ర సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు క్షమాపణ చెప్పాలని బుక్య జాన్సన్ నాయక్ డిమాండ్



**ఖానాపూర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రైతుల కష్టాన్ని అవమానించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ అసెంబ్లీ కన్వీనర్ బుక్య జాన్సన్ నాయక్ తీవ్రంగా ఖండించారు. రైతు చెమటతోనే పంట పండుతుందని, రక్తంతో కాదని చెప్పిన ముఖ్యమంత్రి వ్యాఖ్యలు బాధ్యతారహితమని ఆయన అన్నారు. వెంటనే రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులు దేశానికి వెన్నెముకగా, అన్నదాతలుగా నిరంతరం కష్టపడుతున్నారని, వారిని అవమానించడం సరికాదని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్తారని అన్నారు. ప్రేమ, ఆప్యాయత, పరస్పర గౌరవానికి ప్రతీక అయిన తెలంగాణ నేలలో బెదిరింపులు, అవమానాలు చోటు చేసుకోవడం తగదని, ముఖ్యమంత్రి వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలని జాన్సన్ నాయక్ డిమాండ్ చేశారు.

## బూత్ లెవల్ అధికారులకు ఘన సన్మానం



**చొప్పదండి, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** చొప్పదండి మండలంలోని రాగంపేట గ్రామంలో ఓటర్ల నమోదు ప్రక్రియలో ముందంజలో నిలిచిన బూత్ లెవల్ అధికారులను బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. గ్రామంలోని మూడు పోలింగ్ బూత్‌లలో దాదాపు 70 శాతం నమోదును పూర్తి చేసి నియోజకవర్గంలోనే మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన బిఎల్‌ఓలు కుక్కల లక్ష్మణ్, మామిడి పోచయ్య, బొల్లం సరోజనలను బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాగంపేట గ్రామం అగ్రస్థానంలో నిలవడం గర్వకారణమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా బిఎల్‌ఓలతో పాటు పౌర సమాజం కూడా బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఇంకా నమోదు చేసుకోని వారు వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సింగసాని కనకయ్య, నరేష్, సిరవేణి మల్లేశం, గొల్లపల్లి మునీందర్, ముంజాల అశోక్, గుండె వెంకటేష్, గసిగంటి రవి, మ్యాకల రాములు, బస రవేణి స్వామి, రాచకొండ ఉమేష్, దుర్మట్ల గంగరాజు, భూతగడ్డల కనకయ్య, ఎల్లాల చుక్కరెడ్డి, బోనగిరి శ్రీనివాస్, గడ్డం రాజు, ఆవుల భీమయ్య, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన



**కరీంనగర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నగరపాలక సంస్థ పరిధిలోని 1వ డివిజన్ హనుమాన్ నగర్ పెద్దమ్మ ఆలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులను శాస్త్రోక్తంగా పూజలు చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు అపర్ణ జి తేందర్, అంజన్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు,కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసిన గోలి శ్రీనివాస్ రెడ్డి

**– తాగునీరు, మిషన్ భగీరథ వేతనాలు, ఎస్ఐఆర్, రైతుల సమస్యలపై మండిపాటు**



**ఆమనగల్లు, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి కొరత, మిషన్ భగీరథ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు, ఎస్ఐఆర్ అమలులో లోపాలు, యూరియా యాప్ సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తీవ్ర విమర్శలు గుప్పించారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండలంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మిషన్ భగీరథ ద్వారా పలు గ్రామాలకు రోజుల తరబడి తాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని అన్నారు. మిషన్ భగీరథ ఉద్యోగులకు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం దురదృష్టకరమని, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు సరైన అవగాహన కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, బీఎల్వోలకు తగిన శిక్షణ లేకపోవడంతో క్షేత్రస్థాయిలో గందరగోళం నెలకొని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. యూరియా యాప్‌లోని సాంకేతిక లోపాల కారణంగా రైతులు ఎరువుల కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని, వెంటనే లోపాలను సరిచేసి రైతులకు ఇబ్బందులు తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని గోలి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పుట్ట రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ హన్మంతు, మాజీ సర్పంచ్‌లు శేఖర్, సజ్జు నాయక్, సీనియర్ నాయకులు కుడుముల శ్రీనివాస్ రెడ్డి, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
RNI - TELTEL/2023/87644



# కౌన్సిలర్ నిమ్మల రమేష్ శ్రద్ధతో గుంతలు పూడ్చివేత



**ఖానాపూర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఖానాపూర్ మున్సిపల్ పరిధిలోని ఏడో వార్డులో కౌన్సిలర్ నిమ్మల రమేష్ స్వయంగా ముందుండి రోడ్డు గుంతలను పూడ్చించారు. మున్సిపల్ సిబ్బంది సహకారంతో సిమెంట్ కాంక్రీట్‌తో గుంతలు పూడ్చడంతో వాహనదారులకు ఊరట లభించింది.పట్టణంలోని ఇతర కౌన్సిలర్లు కూడా ఇలాగే దగ్గరుండి పనులు చేయిస్తే నాణ్యత ఉంటుందని ప్రజలు అభిప్రాయపడ్డారు. కౌన్సిలర్ నిమ్మల రమేష్ శ్రద్ధను పట్టణ ప్రజలు అభినందించారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఊర పండుగలు



**ఖానాపూర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రతి ఏడాది మృగశిర కార్తె అనంతరం జరుపుకునే ఊర పండుగలను ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్ 2 పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సభ్యులు ముత్యాల పోచమ్మ, నల్ల పోచమ్మ, అడవిదేవర, పెద్దమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలకు దిగుబడి రావాలని, ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా కాపాడాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు వడ్లకొండ రాజన్న, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి భూమన్నతో పాటు ఎనుగందుల నారాయణ, రమణయ్య, కన్నయ్య, నాగరాజు, కట్టుకోల నరసయ్య పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి ఘన సన్మానం



**కరీంనగర్ రూరల్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఎస్ఐ టీ. నరేష్, ఏఎస్ఐ రెనుకానందం, మహిళా కానిస్టేబుల్ శ్రవంతి ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళుతుండగా, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి, ఎస్ఐ లక్ష్మారెడ్డి, పోలీస్ సిబ్బంది శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు.ఈ సందర్భంగా సీఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, వారు విధుల్లో శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణలో అంకితభావంతో పనిచేసి శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు.పోలీస్ సిబ్బంది భావోద్వేగపూర్వకంగా వీడ్కోలు పలుకుతూ, కొత్త ప్రాంతాల్లోనూ అదే సేవా భావంతో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.

# వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామ దేవతలకు జలాభిషేకం



**తిమ్మాపూర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తూ దేవతలకు జలాభిషేకం నిర్వహించారు. సర్పంచ్ ఆధ్వర్యంలో ముత్యాల పోచమ్మ, నల్ల పోచమ్మ, అడవిదేవర, పెద్దమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. అనంతరం గ్రామ ప్రజలకు అన్నప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కోరేపు లింగారెడ్డి, ఉప సర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ పనుల పరిశీలన



**కరీంనగర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ నగరంలోని 42వ డివిజన్ భగత్ నగర్‌లో ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్ పనులను డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా నగరానికి 18 ఓపెన్ జిమ్‌లు మంజూరయ్యాయని, అందులో భాగంగా భగత్ నగర్ ప్రజల కోసం ఈ జిమ్‌ను ఏర్పా టు చేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ జిమ్‌లకు వెళ్లి ఖర్చు చేయకుండా ప్రజలు ఉచితంగా ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చని, ఉదయం--సాయంత్రం వేళల్లో వాకింగ్‌కు వచ్చే వారికి ఇది ఎంతో అనుకూలంగా ఉం టుందని చెప్పారు. పనులను త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని స్పష్టం చేశారు.

# ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీ ఎన్నిక





**పెద్దపల్లి, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భారత విద్యార్థి ఫెడరేషన్ సుల్తానాబాద్ మండల కమిటీ సమావేశం గౌతమ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ హాజరై నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని, ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడీని అరికట్టేందుకు కఠినమైన చట్టం అవసరమని, విద్యాహక్కు చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలని కోరారు. నూతన కమిటీ గౌతమ్ సాహూ అధ్యక్షుడు, గోలి శివ నేత కార్యదర్శి, తాళ్లపల్లి రాజు ఉపాధ్యక్షుడు, పోలు దాసరి అజయ్ సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. సభ్యులుగా నాగరాజు, రేహాన్, అనిల్, రాహుల్, అరవింద్, నిఖిల్, కిషోర్, రమణ, వంశీ, రాజ్‌కుమార్ ఎంపికయ్యారు.నూతన బాధ్యులు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. సమావేశంలో మండల కమిటీ సభ్యులు రోహిత్, ప్రవీణ్, అరవింద్, మణికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే ఛాంపియన్‌కు ఘన సన్మానం



**అమ్రాబాద్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉత్తరాఖండ్‌లో జరిగిన 4వ జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించిన అచ్చంపేట మండలం అక్కారం గ్రామానికి చెందిన ఇస్లావత్ చైతన్యను అచ్చంపేటలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ చైతన్యను శాలువాతో సత్కరించి అభినందించారు. చిన్న వయసులోనే జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించడం గర్వకారణమని, భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో కూడా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని చైతన్యను అభినందించారు.

# అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు



**కరీంనగర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టివేశారు. ఈ రోజు ఉదయం బొమ్మకల్ ఫ్లైఓవర్ సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను గుర్తించారు. డ్రైవర్ కన్నం ప్రశాంత్ (25), యజమాని కుర్ర రాజేశం (50)లను అదుపులోకి తీసుకుని, ట్రాక్టర్, ట్రైలర్‌తో పాటు ఇసుకను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ ఎ. నిరంజన్ రెడ్డి తెలిపారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# దేవాదాయ శాఖ నూతన కమిటీ ఎన్నిక



**పాలకుర్తి, జూన్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఈసాల తక్కల్లపల్లి గ్రామ దేవాదాయ శాఖ నూతన కమిటీని గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక చేసింది. ఏడుగురు సభ్యులతో ఏర్పాటైన కమిటీలో చైర్మన్‌గా కొప్పుల మల్లేషం, వైస్ చైర్మన్‌లుగా ఉయ్యాల వెంకటేష్, నెరువట్ల రాజపోషం, నెరువట్ల సతీష్, ప్రధాన కార్యదర్శిగా పన్నాల లక్ష్మణ్, కోశాధికారిగా దుబాసి బాలరాజు, ముఖ్య సలహాదారునిగా ములుకాల కొమురయ్యను ఎన్నుకున్నారు.గ్రామ సర్పంచ్ బండి శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ సభ్యులు ఆలయాల్లో నిత్య పూజలు నిర్వహించి, భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ ఆలయాభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# సర్ ప్రత్యేక అవగాహన హెల్ప్ డెస్క్ ఏర్పాటు



**కరీంనగర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నగరంలోని 36వ డివిజన్ ప్రజల కోసం కార్పొరేటర్ తోట అనిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఇప్పటివరకు సర్ ఫారాలు అందని వారికి ఫారాలు నింపే ప్రక్రియను చేపట్టి, స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రజల చేత ఫారాలు పూర్తి చేయించి వెంటనే బీఎల్ఓలకు అటాచ్ చేసి ఆన్‌లైన్ నమోదు విజయవంతంగా పూర్తి చేశారు.డివిజన్ పరిధిలోని పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ సద్వినియోగాన్ని చేసుకుని తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను దగ్గరుండి చూసుకున్న కార్పొరేటర్ తోట అనిల్‌ను స్థానికులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మెతుకు రజినీకాంత్, కొంపల్లి సాగర్, రాధారపు శ్రీకాంత్, మనిసాయి పటేల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘ భవనానికి బోరు బావి ఏర్పాటు



**కరీంనగర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మంకమ్మతోట మున్నూరు కాపు సంఘ భవనంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇచ్చిన హామీ మేరకు బోరు బావి ఏర్పాటు చేశారు. సంఘ అభివృద్ధి కోసం రూ.10 లక్షల నిధులు రెండు విడతలుగా మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు ముప్పిడి సునీల్ కుమార్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బండి ప్రశాంత్ దీపక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దిండిగాల మహేష్, పల్లె రామచంద్రం, దిండిగాల రమేష్, కటకం రాములు, గుర్రాల వెంకటరమణ, బత్తుల రవీందర్, జొన్నలగడ్డ అశోక్, ఎన్నం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఇస్కాన్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**కరీంనగర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈనెల 16న కరీంనగర్‌లో జరగనున్న శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవానికి సంబంధించిన పోస్టర్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం ఆయన నివాసంలో జరిగింది. రథయాత్రకు హాజరుకావాలని కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. కార్యక్రమంలో నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరి శంకర్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, కార్పొరేటర్ గుగ్గిళ్ల జయశ్రీ శ్రీనివాస్, వైద్యులు రాజ భాస్కర్ రెడ్డి, ఎస్ఆర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ బుర్ర మధుసూదన్ రెడ్డి, రమేష్ రెడ్డి, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ వైఖరిపై ప్రజల ఆవేదన



**హుస్నాబాద్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహమ్మదాపూర్ గ్రామంలో సర్పంచ్ స్వయంగా కాంట్రాక్టులు తీసుకుని పంచాయతీ సిబ్బంది, ట్రాక్టర్‌ను వ్యక్తిగత పనుల కోసం వినియోగిస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపించారు.గ్రామంలో మురికికాలువలు పేరుకుపోయి వీధులు చెత్తతో నిండిపోయినా వాటిని పట్టించుకోకుండా స్వలాభం కోసం అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ప్రజలు మండిపడ్డారు. పలుమార్లు పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు అభ్యంతరం తెలిపినా పట్టించుకోలేదని తెలిపారు.ఈ పరిస్థితిపై అధికారులు వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
RNI - TELTEL/2023/87644
సోమవారం, జూలై 13, 2026


# ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు



**పెద్దపల్లి, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపల్లి పట్టణ కేంద్రంలో ఆదివారం శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవం ఘనంగా జరిగింది. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిoచిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు భక్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన దేవి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సి లర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముదిరాజ్ సంఘ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ మండల కన్వీనర్ మైలారం నారాయణ



**సుల్తానాబాద్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కన్నెపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌస్ మోటార్లను వెంటనే ఆన్ చేసి రైతుల పొలాలకు నీరు వదలాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ మైలారం నారాయణ డిమాండ్ చేశారు. గోదావరిలో వరద ప్రవాహం ఉన్నా ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా మోటార్లు ఆన్ చేయకపోవడం వల్ల నారుమడులు ఎండిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వరి సాగును తగ్గిం చాలనే ఉద్దేశంతో రైతులను అరిగోశ పెడుతు న్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభు త్వ విప్ వెంటనే స్పందించి ముఖ్య మంత్రితో మాట్లాడి నీరు విడుదల చేయాలని కోరారు. ప్ర భుత్వం పట్టించుకోకుంటే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# కోర్టు హుస్నాబాద్ పట్టణంలోనే కొనసాగించాలని బీఆర్ఎస్ నాయకుల డిమాండ్



**హుస్నాబాద్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్ పట్టణంలో కోర్టు ఏర్పాటు చేసి దాదాపు 22 సంవత్సరాలు గడిచింది. కోర్టు భవనం ప్రాంతం ఇప్పుడు అభివృద్ధి చెంద డంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉంది. అయితే కోర్టును జిల్లెల్ల గడ్డ గ్రామానికి తరలించాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రచారం వెలువడింది. పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో కోర్టు ఉంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ విషయంపై స్పందించి కోర్టు హుస్నాబాద్ పట్టణంలోనే కొనసాగేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు సూద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున రెడ్డి, యాస శ్రీనివాస్, అయిలేని గాల్ రెడ్డి, మేకల వికాస్ యాదవ్, గుగులోతు తిరుపతి నాయక్, మాటూరి రాజశేఖర్ విలేకరుల సమావేశంలో కోరారు.

# తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్

- సలేంద్ర కొమురయ్య యాదవ్



**పెద్దపల్లి, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ జాతిపిత, ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జీవితాంతం ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడారని తెలంగాణ రక్షణ సేన జిల్లా ఇన్‌చార్జ్ సలేంద్ర కొముర‌య్య యాదవ్ గుర్తుచేశారు. నీటి పంపిణీలో జరిగిన అన్యాయమే తెలంగాణ ఏర్పాటుకు మూలకారణమని ఆయన రచనలు, ఉపన్యాసాల ద్వారా ప్రజలకు స్పష్టం చేశారని తెలిపారు. జూన్ 11, 2011న తుది శ్వాస విడిచిన జయశంకర్ సార్ జయంతి సందర్భంగా వచ్చే ఆగస్టు 6న హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్ సాధన లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన నిరంతర ఉద్యమం చేస్తుందని, ఇది సామాజిక న్యాయం కోసం అవసరమని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మంతిని నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు, రామ గుండం నియోజకవర్గ ముదిరాజ్ సంఘం నా యకులు, పెద్దపల్లి నియోజకవర్గ ముదిరాజ్ గౌడ యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటుపై విశేష స్పందన



**ఖానాపూర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఖానాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్ నాలుగో రోజు కూడా విశేష స్పందన పొందింది. కౌన్సిలర్ రాజా గంగన్న తెలిపారు 200--300 మంది ప్రజలు హాజరై ఫారాలు నింపి సద్వినియోగం చేసుకున్నారని. బీఎల్ఓలతో పాటు బీజేఎన్ టీం, శివాజీ నగర్ బీఆర్ఎస్ నాయకులు సహకరించారని చెప్పారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద ఆదివారం కూడా హెల్ప్ డెస్క్ యథావిధిగా కొనసాగిందని ఆయన పేర్కొన్నారు.

# ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ



**అమ్రాబాద్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అమ్రాబాద్ మండల కేంద్రంలో ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎంఏ రహీం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ బూత్ స్థాయి అధికారులకు పత్రాలు అందజేశారు. అమ్రాబాద్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ఎన్యుమరేషన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాము లు, జిపిఓ మహమ్మద్, సర్పంచ్ చిగుర్లకోటయ్య, డిప్యూటీ సర్పంచ్ రాజారాం, మార్కెట్ ఉపాధ్యక్షులు డాక్టర్ వెంకటయ్య, బూత్ ఏజెంట్లు సురేష్ గౌడ్, అబ్బు, మల్లేష్, సైదులు తో పాటు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయడంతో కార్యక్రమం విజయవంతంగా కొనసాగిందని నిర్వాహకులు తెలిపారు.

# ఎంఎస్ అగర్వాల్ కంపెనీకి వ్యతిరేకంగా నిరాహార దీక్ష



**మనోహరాబాద్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగాయిపల్లి గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి నిరాహార దీక్ష చేపట్టారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఎంఎస్ అగర్వాల్ ఫౌండ్రీ కంపెనీని వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. "ఎంఎస్ అగర్వాల్ కంపెనీ హటావో గ్రామాలను బచావో" అంటూ గ్రామస్తులు నినాదాలు చేశారు. రంగాయిపల్లి, చెట్లగౌరారం గ్రామ ప్రజలు దీక్షకు భారీ ఎత్తున మద్దతు తెలుపుతూ మాకు కంపెనీ వద్దు -- మా ప్రాణాలే మాకు ముద్దు అని నినాదించారు. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీ తొలగించేంతవరకు ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తానని, ప్రజల ప్రాణాలు, పిల్లల భవిష్యత్తు కాపాడేందుకు వెనుకడుగు వేయబోనని స్పష్టం చేశారు. దీక్ష కార్యక్ర మంలో గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఎలిగేడులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**ఎలిగేడు, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండల కేంద్రంలోని అయిదవ వార్డులో ఆదివారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ కప్పల ప్రవీణ్, ఉప సర్పంచ్ ముంజం నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు గ్రామానికి ఈజీఎస్ నిధుల ద్వారా రూ. 20 లక్షలు కేటాయించారని, గ్రామాభివృద్ధికి సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు ముంజంపల్లి కవిత రాకేష్, మాజీ సర్పంచ్ మండిగ రాజనర్సయ్య, మాజీ ఎంపీటీసీ బూర్ల సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వరరావు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ తాటిపల్లి రమేష్ బాబు, వార్డు సభ్యులు మడుపు నరేందర్, న్యాతరి పోచాలు, కవ్వంపల్లి సాయి ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు చింతకుంట మనోహర్, అమ్ముల రమేష్ యాదవ్, రంగు శ్రీనివాస్ గౌడ్, ముంజం మల్లయ్య, అడ్డగుంట శ్రీనివాస్ గౌడ్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ ఫారాలు తప్పక నింపాలి సర్పంచ్ భాస్కర్ రెడ్డి



**మర్రిగూడ, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అజిల్లాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఇంటింటికి ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేసినట్లు గ్రామ సర్పంచ్ రొక్కం భాస్కర్ రెడ్డి తెలిపారు. ఎస్ఐఆర్--2026 భాగంగా ఇచ్చిన ఫారాలను తప్పక నింపి సంబంధిత బిఎల్వోలకు అందజేయాలని ఆయన కోరారు. ఫారాలు సమర్పించకపోతే ఓటర్ల జాబితాలో పేరు గల్లంతు అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముద్ధం శ్రీలత శ్రీధర్, ఎలిమినేటి సత్తిరెడ్డి, రామిడి విజయేందర్ రెడ్డి, బిఎల్వో శోభారాణి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి బోనాల్లో కొలిపాక శ్రీనివాస్కు ఘన సన్మానం



**పెద్దపల్లి, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాల సందర్భంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో ఆయనకు ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయం నిర్మాణం తమ కుటుంబం ఖర్చుతో జరిగిందని, ఇది ముదిరాజ్ కులానికి అంకితం చేసినట్లు తెలిపారు. రైతులకు మంచి వర్షాలు, పంటలు పండాలని ప్రార్థించారు. అలాగే రాబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా ముందుకు వచ్చి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని, ఎన్ని కష్టాలు వచ్చినా వెనుకడుగు వేయబోనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చీకోటి ప్రవీణ్ పుట్టినరోజు సందర్భంగా అన్నప్రసాద వితరణ



**కరీంనగర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆర్యవైశ్య ప్రముఖుడు చీకోటి ప్రవీణ్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం గిద్దె పెరుమాండ్ల గుడిలో గోశాలలో గోవులకు గ్రాసం పెట్టి, అనంతరం టవర్ సర్కిల్ వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పల్లెర్ల రాజకిరణ్ సౌజన్యంతో జరిగింది. ముఖ్య అతిథులుగా మేయర్ కోలగాని శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిట్టుమల్ల శ్రీనివాస్, కార్పొరేటర్లు టింకు, రామన్, పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు నగునూరి రాజేందర్, అధ్యక్షురాలు రావికంటి భాగ్యలక్ష్మి, తోడుపునూరి తిరుపతి, బొడ్ల వేణు, గౌరిశెట్టి మునిందర్, పల్లెర్ల వేణుమాధవ్, కైలాస నవీన్, తాటి పెల్లి సుభాష్, జీడిగి సాయి, ఆకుల మెహర్, శ్రీకాంత్, వేణు, సుమన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అన్నప్రసాద వితరణలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికుల పనులు బంద్



**కరీంనగర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జేఏసీ పిలుపు మేరకు ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జూలై 9 నుంచి 14 వరకు సంపూర్ణ పనుల బంద్ కొనసాగుతోంది. యూనియన్ అధ్యక్షుడు ఎమ్. అంజన్ కుమార్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సలామ్ సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బంద్ రోజుల్లో సభ్యులందరూ యూనియన్ కార్యాలయానికి హాజరై సమావేశాల్లో పాల్గొని ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం ప్రజలందరూ సహకరించాలని యూనియన్ నాయకత్వం కోరింది.?

# నులిపురుగుల నిర్మూలనకు ఏర్పాట్లు పూర్తి

**సిద్దిపేట, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లాలో జూలై 13న జరగనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని డీఎంహెచ్‌వో డా. సీహెచ్. ధనరాజ్ తెలిపారు. జిల్లాలోని 2,461 కేంద్రాల ద్వారా 1--19 సంవత్సరాల మధ్య వయస్సు గల 2,12,569 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నారు. జూలై 13న మాత్రలు తీసుకోలేని వారికి జూలై 20న మాప్-అప్ డే సందర్భంగా మళ్లీ అందజేయనున్నారు. 1--2 సంవత్సరాల పిల్లలకు అర మాత్ర, 2--19 సంవత్సరాల వారికి ఒక పూర్తి మాత్ర ఇవ్వనున్నారు. ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని, తల్లిదండ్రులు అపోహలకు గురికాకుండా పిల్లలకు తప్పనిసరిగా మాత్రలు వేయాలని ఆయన సూచించారు. నులిపురుగుల వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, బలహీనత వంటి సమస్యలు తలెత్తుతాయని, పరిశుభ్రత పాటించడం, శుభ్రమైన నీరు తాగడం, పండ్లు కూరగాయలు శుభ్రంగా కడిగి వినియోగించడం, పాదరక్షలు ధరించడం, మరుగుదొడ్ల వినియోగం వంటి అలవాట్లతో నివారణ సాధ్యమని తెలిపారు. విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలతో సమన్వయం చేసి ప్రతి అర్హత కలిగిన చిన్నారికి మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు డీఎంహెచ్‌వో పేర్కొన్నారు.

## మన సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి



**– ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**షాద్‌నగర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నందిగామ మండల రంగాపూర్ గ్రామంలో ఆదివారం మహాకాళి, బీరప్ప, కామరాతి, ధ్వజస్తంభ నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ "మన సంస్కృతీ సంప్రదాయాలు ఎంతో గొప్పవి. మహంకాళి, బీరప్ప, కామరాతి కల్యాణోత్సవాలు అనాదిగా గ్రామాల్లో ఘనంగా జరుగుతున్నాయి" అని పేర్కొన్నారు. దేవతల ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ మహోత్సవంలో నాయకులు ఆంజనేయులు, అవినాష్, అశోక్ లింగం, రమేష్, శ్రీను, బిక్షపతి, వనపల్లి ధనుష్, తోట అరుణ్, కల్వకోల్ అజయ్, సదువుల సాయి తేజ, పట్లోళ్ల కౌశిక్ రెడ్డి, జెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ర్యాకల్దేవ్‌పల్లిలో ఎస్ఐఆర్ సహాయ కేంద్రం




**ఎలిగేడు, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మండలంలోని ర్యాకల్దేవ్‌పల్లి గ్రామంలో ఓటర్ జాబితా సవరణ కోసం ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలను నిబంధనలకు అనుగుణంగా నింపి సంబంధిత బిఎల్వోలకు సమర్పించాలని ఆమె సూచించారు. ఓటర్ల వివరాలు ఖచ్చితంగా నమోదు కావడం ప్రజాస్వామ్యానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్వో ఓదేశ్వరి, జిపిఓ షఫీ, వివోఏ సుజాత, వార్డు సభ్యుడు ఎడ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణకు ఆమనగల్ మున్సిపాలిటీ ముందడుగు



**ఆమనగల్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నీటిని అమూల్యమైన సహజ వనరుగా భావించి ప్రతి ఒక్కరూ పొదుపుగా వినియోగించాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టి భవిష్యత్ తరాలకు భద్రపరచాలని మున్సిపల్ కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆమనగల్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ఎన్. పత్య నాయక్, కార్యాలయ సిబ్బందితో కలిసి జల్ సంచాయ్ జన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి, కార్యాలయం, విద్యాసంస్థలో వర్షపు నీటి నిల్వ పద్ధతులను అమలు చేయాలని, ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని సూచించారు. నీటి వృథాను అరికట్టి, నీటి పొదుపును ప్రజా ఉద్యమంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ (ఐ/సి) ఆంజనేయులు, జూనియర్ అసిస్టెంట్ రాజ శేఖ ర్, వార్డు ఆఫీసర్ వెంకట్రాంరెడ్డి, బిల్ కలెక్టర్లు, ఆర్పీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


## కడ్తాల్ అభివృద్ధికి రూ.5.30 కోట్లు



**ఆమనగల్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కడ్తాల్ మండల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5.30 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి భూమి పూజలు నిర్వహించనున్నారు. ఉదయం 10:30 గంటలకు చరికొండ గ్రామంలో, 11:30 గంటలకు ఎక్వాయిపల్లి గ్రామంలో, మధ్యాహ్నం 12:30 గంటలకు కడ్తాల్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# ఓటు హక్కు పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

**– పొనుగోటి అర్జున్ రావు**




**అమనగల్లు, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటరు జాబితా అత్యంత కీలకమని, ఓటు హక్కు పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్ రావు పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని ఆకుతోటపల్లి, గౌరారం, శెట్టిపల్లి గ్రామాల్లో బూత్ లెవల్ అధికారులతో కలిసి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అర్జున్ రావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితాలో తప్పులను సరిదిద్దడం, మరణించిన వారి పేర్ల తొలగింపు, డూప్లికేట్ నమోదుల నివారణను అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. బీఎల్వోలు ఇంటింటికీ పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి, ఆధార్‌తో పాటు అవసరమైన గుర్తింపు పత్రాలను అందజేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. "ఓటు హక్కు కేవలం రాజ్యాంగం కల్పించిన హక్కు మాత్రమే కాదు... దేశ భవిష్యత్తును నిర్ణయించే గొప్ప బాధ్యత కూడా" అని అర్జున్ రావు అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తెల్గమల్ల జంగమ్మ వెంకటయ్య, జీపీఓ శివకుమార్, బీఎల్ఓలు జలంధర్, లలితమ్మ, ఈదమయ్య, సువర్ణ, విజయలక్ష్మి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేలాది కళ్లలో వెలుగు.. పేదల జీవితాల్లో కొత్త ఆశను నింపిన సుంకిరెడ్డి



**తలకొండపల్లి, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శంకర నేత్రాలయ చెన్నై వైద్య బృందం సహకారంతో నిర్వహించిన ఐదో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం విజయవంతంగా ముగిసింది. పది రోజుల పాటు కొనసాగిన ఈ సేవా కార్యక్రమం ద్వారా వేలాది మంది నిరుపేదలకు కంటి ఆరోగ్య సేవలు అందాయి. శిబిరంలో 7 వేల మందికిపైగా సందర్శించగా, 4,300 మందికిపైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 3 వేల మందికిపైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేయడంతో పాటు నిరుపేద కుటుంబాలకు చెందిన 153 మంది శుక్లాల బాధితులకు పూర్తిగా ఉచితంగా కంటి ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, టాస్క్ (రూరాఖ) సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రేమ, విశ్వాసం, ఆశీర్వాదాలే ఈ శిబిరం విజయానికి మూలమన్నారు. ప్రతి పేద కుటుంబంలో వెలుగు నింపాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, కంటిచూపు పొందిన ప్రతి ఒక్కరి ఆనందమే తనకు లభించిన అతిపెద్ద బహుమతి అని పేర్కొన్నారు. శిబిరం విజయవంతానికి సహకరించిన మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, శంకర నేత్రాలయ వైద్య బృందం, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సెప్టెంబర్ నెలలో కడ్తాల్‌లో ఆరో మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కంటి ఆపరేషన్లు చేయించుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్స చేయించుకోలేకపోయిన తమకు పూర్తిగా ఉచితంగా కంటిచూపు అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని, ఈ సేవను ఎప్పటికీ మరచిపోలేమని భావోద్వేగంగా తెలిపారు. కార్యక్రమంలో శంకర నేత్రాలయ వైద్యులు డా. అలెగ్జాండర్, డా. పల్లవి, డా. సలీల్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పేదింటి పెళ్లికి అండగా పాపిశెట్టి రాము



**ఆమనగల్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రముఖ సంఘసేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ పాపిశెట్టి రాము సహకారంతో ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని సాకిబండ తండాకు చెందిన సభావట్ శారద--శ్రీను నాయక్ దంపతుల కుమార్తె సంధ్య వివాహానికి రామన్న మిత్రమండలి సభ్యులు బియ్యం సహాయం అందజేశారు. వివాహ వేడుక సజావుగా నిర్వహించుకునేందుకు అందించిన ఈ సహాయంపై కుటుంబ సభ్యులు పాపిశెట్టి రాము, రామన్న మిత్రమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు చేయూత అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం వల్ల వారికి ఎంతో ఊరట లభిస్తుందని, సమాజంలో సేవాభావం పెంపొందేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. రామన్న మిత్రమండలి ఆధ్వర్యంలో విద్య, వైద్యం, పేదల సంక్షేమం, అత్యవసర సహాయం వంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్న మిత్రమండలి సభ్యులు, శ్రీను నాయక్, కంటెస్టెడ్ కౌన్సిలర్ రమేష్, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి రూరల్ బీజేపీ మోర్చాల కమిటీలు ప్రకటన




**కల్వకుర్తి, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి బీజేపీ కార్యాలయంలో ఆదివారం మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో రూరల్ బీజేపీ నూతన మోర్చాల కమిటీలు ప్రకటించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా తర్నికల్ గ్రామానికి చెందిన కిరణ్ కుమార్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా వేపుర్ గ్రామ డిప్యూటీ సర్పంచ్ రాసమల్ల కృష్ణయ్య, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా తుర్కపల్లి గ్రామానికి చెందిన పరశు రాముని, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా కుర్మిద్దతండా గ్రామ డిప్యూటీ సర్పంచ్ మోహన్, యువ మోర్చా (బిజెవైఎం) అధ్యక్షుడిగా జిల్లెల్ల గ్రామానికి చెందిన నాప శివ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో మోర్చాల పాత్ర కీలకమని నాయకులు సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రతి బూత్ స్థాయిలో సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బండెల రాంచంద్రారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గా ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ, కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజాసేవలో ముందుకు



**ఆమనగల్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం దైవ ఆశీస్సులు కోరుతూ మాజీ జడ్పీటీసీ శ్రీ పాతి శ్రీనివాసరెడ్డి, ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, కల్వకుర్తి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్ ఆదివారం మైసిగండి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అర్చనలు చేసి రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకుల ఆశీర్వాదం తీసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దర్శనం అనంతరం ఆలయ విశిష్టతను కొనియాడిన నాయకులు ప్రజలందరూ ధార్మిక విలువలను పాటిస్తూ సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.

## మృతుని కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి మున్సిపాలిటీ పద్మశ్రీ నగర్ కాలనీలో నివసిస్తున్న హనుమత్ శ్రీను అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆదివారం తక్షణ సహాయం కింద మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మూడవ వార్డు కౌన్సిలర్ రాములు నాయక్, మాజీ కౌన్సిలర్ నూనె యాదమ్మ, శ్రీనివాస్ యాదవ్, మధు రాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా టిప్పర్ పట్టివేత



**కల్వకుర్తి, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని కల్వకుర్తి ఎస్ఐ కురుమూర్తి హెచ్చరించారు. శనివారం రాత్రి దాసర్లపల్లి గ్రామం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను రఘుపతిపేట్ పరిధిలోని రామగిరి వద్ద పోలీసులు పట్టుకున్నారు. అనంతరం వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి, డ్రైవర్ మరియు యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై ఎలాంటి రాజీ లేకుండా చర్యలు కొనసాగుతాయని, ప్రజలు కూడా ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎస్ఐఆర్‌ను గడువులోగా పూర్తి చేయాలి తహసీల్దార్ యాకన్న



**ఎలిగేడు, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని బిఎల్వోలకు తహసీల్దార్ యాకన్న ఆదేశించారు. ఆదివారం ఆయన ఎలిగేడు మండలంలోని నర్సాపూర్, రాములపల్లి, ముప్పిరితోట, ధూళికట్ట, లాలపల్లి గ్రామాల్లో పర్యటించి ఎస్ఐఆర్ అమలు తీరును పరిశీలించారు. ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేసి, వాటిని నింపి తిరిగి బిఎల్వోలకు సమర్పించాలని సూచించారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు జాబితా నుండి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిపిఓ అనిల్ కుమార్, బిఎల్వోలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాములపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**ఎలిగేడు, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండలంలోని రాములపల్లి గ్రామంలో ఈజీఎస్ నిధులతో రూ.5 లక్షల వ్యయంతో పోచమ్మ గుడి వద్ద సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ పనులను గ్రామ సర్పంచ్ సిద్ది తిరుపతి యాదవ్ శుభారంభం చేశారు. గ్రామ ఇలవేల్పు పోచమ్మ ఆలయానికి కొన్నేళ్ల తర్వాత రోడ్డు మంజూరు చేసినందుకు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధి దిశగా ఈజీఎస్ నిధులు వినియోగించడం ప్రజలకు ఎంతో ఉపయుక్తమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విద్యాలత--విజయ్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


# నెహ్రూ నగర్ ఎంపీపీ పాఠశాలలో ఉచిత క్యాన్సర్ శిబిరం

### -ఎంపీ బైరెడ్డి శబరి



**నందికొట్కూరు, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం నెహ్రూ నగర్ ఎంపీపీ పాఠశాలలో ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, రాయలసీమ ఫౌండేషన్ సహకారంతో ఉచిత క్యాన్సర్ శిబిరం నిర్వహించారు. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో బసవతారం హాస్పిటల్ సహకారంతో గ్రామ ప్రజలకు రూ.15 వేల విలువైన క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం ముందస్తు పరీక్షలు తప్పనిసరి అని, ఆరోగ్యకరమైన జీవనం గడపాలని సూచించారు. ఈ కార్యక్రమానికి హిందూపురం ఎమ్మెల్యే నం దమూరి బాలకృష్ణ సహకరించారని ఎంపీ శబరి కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగేశ్వరరావు, మాజీ మున్సి పల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, రూరల్ సీఐ టి. సుబ్రహ్మణ్యం, మురళి రెడ్డి, ఇతర టిడిపి నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# నేరాల నియంత్రణ,మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు





**నంద్యాల, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా వ్యాప్తంగా నేరాలను అరికట్టేందుకు, మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా ఆదివారం తెల్లవారుజామున పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు ప్రత్యేక బలగాలతో అనుమానాస్పద వ్యక్తులు, రౌడీషీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. సరైన ధ్రువపత్రాలు లేని మోటార్ సైకిళ్లు, ఆటోలు స్వాధీనం చేసుకోవడంతో పాటు నాటు సారాయి, అక్రమ మద్యం స్వాధీనం చేసి కేసులు నమోదు చేశారు. నందికొట్కూరు టౌన్ పరిధిలోని షికారిపేట, ఆత్మకూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, పద్మావతి నగర్, బ్రాహ్మణకోట్కూరు పరిధిలోని దామగట్ల, నంద్యాల తాలూకా పరిధిలోని పెద్దకొట్టాల, సుగాలిమెట్ట, వెలుగోడు పరిధిలోని బోయిరేవుల గ్రామాల్లో పోలీసులు ఇళ్లను, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలీసు అధికారులు మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, ముఖ్యంగా యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే డయల్ 112 లేదా 100కు సమాచారం ఇవ్వాలని, వివరాలు రహస్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సంబంధిత ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, పెద్ద సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉండాలంటే కేవలం స్కిన్ కేర్ ఉత్పత్తులు సరిపోవు.. ఇవి కూడా అవసరమే..



చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉండాలంటే కేవలం ఖరీదైన స్కిన్‌కేర్ ఉత్పత్తులు వాడటం మాత్రమే సరిపోదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చర్మంపై రాసుకునే క్రీములు, సీరమ్‌లతోపాటు రోజువారీ ఆహారంలో ఉండే పోషకాలు కూడా చర్మ ఆరోగ్యంపై కీలక ప్రభావం చూపుతాయి. సరైన పోషకాహారం చర్మానికి లోపలి నుంచి పోషణ అందించి సహజమైన మెరుపును తీసుకురావడంలో సహాయపడుతుంది. ఇటీవలి పరిశోధనల ప్రకారం మనం తీసుకునే ఆహారం శరీరంలోని వాపు (ఇన్‌ఫ్లమేషన్) స్థాయిని, అలాగే చర్మ రక్షణ పొర (స్కిన్ బ్యారియర్) పనితీరును ప్రభావితం చేస్తుంది. ఈ రెండు అంశాలు చర్మ ఆరోగ్యం, తేమ, మృదుత్వం, కాంతిపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. అందుకే స్కిన్‌కేర్‌తోపాటు సమతుల్యమైన ఆహారానికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. సార్డిన్స్ చేపలు, అవకాడో..చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సార్డిన్స్ చేపలు, అవకాడో కలయిక ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెబుతున్నారు. సార్డిన్స్‌లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు (ఇపిఎ, డిహెచ్ఎ) సమృద్ధిగా ఉండటంతో ఇవి శరీరంలోని వాపులను తగ్గించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా చర్మ కణాల ఆరోగ్యానికి అవసరమైన ప్రోటీన్, విటమిన్-డి, సెలీనియం కూడా ఇందులో లభిస్తాయి. అవకాడోలో ఉండే ఆరోగ్యకరమైన మోనో అన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు చర్మ రక్షణ పొరను బలపరచడంలో సహాయపడతాయి. దీంతో చర్మం తేమను ఎక్కువసేపు నిల్వ చేసుకుని పొడిబారకుండా ఉంటుంది. అలాగే ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు కాలుష్యం, సూర్యకిరణాలు వంటి పర్యావరణ ప్రభావాల నుంచి చర్మ కణాలను రక్షించడంలో దోహదపడతాయి. చర్మం బిగుతుగా, మృదువుగా, కాంతివంతంగా కనిపించేందుకు కూడా ఇవి ఉపయోగపడతాయి. చర్మ రక్షణ వ్యవస్థ బలోపేతం..సార్డిన్స్, అవకాడో కలయిక ఒకే సమయంలో శరీరంలోని వాపును నియంత్రించడంతోపాటు చర్మ రక్షణ వ్యవస్థను బలోపేతం చేసే పోషకాలను అందిస్తుంది. అందుకే చర్మ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే వారు ఈ ఆహారాలను తమ డైట్‌లో చేర్చుకోవడం ప్రారంభించాలి. అయితే ఒక్క ఆహారం తిన్నంత మాత్రాన రాత్రికి రాత్రే చర్మం మెరుస్తుందని భావించకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం, తగినంత నీరు తాగడం, సరైన నిద్ర, వ్యాయామం వంటి ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం ద్వారా మాత్రమే చర్మం దీర్ఘకాలంలో ఆరోగ్యంగా, సహజమైన కాంతితో కనిపించే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు.

# బ్రేక్‌ఫాస్ట్ లేదా స్నాక్స్‌లా పనిచేసే అద్భుతమైన పోషకాహారం ఇది.. ఎలా తయారు చేయాలంటే..

ఉదయాన్నే తీసుకునే అల్పాహారం రోజంతా శరీరానికి అవసరమైన శక్తిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు సమృద్ధిగా ఉండే బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవడం వల్ల ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉండటంతోపాటు కండరాల ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. అయితే బిజీ జీవితంలో చాలామంది అల్పాహారాన్ని వదిలేయడం లేదా పోషకాలు తక్కువగా ఉండే ఆహారాన్ని ఎంచుకుంటుంటారు. అలాంటి వారికి ముందురోజే సిద్ధం చేసుకునే కాఫీ చియా యోగర్ట్ బౌల్ మంచి ఎంపికగా ఉంటుంది. ఈ రెసిపీలో చియా గింజలు, గ్రీక్ యోగర్ట్, కాఫీ, ఖర్జూరాలు వంటి పోషకాలు అధికంగా ఉండే పదార్థాలను ఉపయోగిస్తారు. ఇవి ప్రోటీన్, ఫైబర్‌తోపాటు శరీరానికి అవసరమైన శక్తిని అందించి ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తాయి. అల్పాహారంగా మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన డెజర్ట్‌గా కూడా దీన్ని తీసుకోవచ్చు.

ఏమేం కావాలి..ఈ రెసిపీ తయారు చేయడానికి కాఫీ చియా పుడ్డింగ్ కోసం 2 టేబుల్ స్పూన్ల (20 గ్రాములు) చియా గింజలు, 1 టీస్పూన్ ఇన్‌స్టంట్ బ్లాక్ కాఫీ లేదా కప్పుచినో



పౌడర్, 2 నిండుగా టేబుల్ స్పూన్ల (90 గ్రాములు) హై ప్రోటీన్ గ్రీక్ యోగర్ట్ అవసరం. క్యారమలైజ్డ్ ఖర్జూరాల కోసం 1 టేబుల్ స్పూన్ (10 గ్రాములు) తేనె, 1 టీస్పూన్ వెన్న, గింజలు తీసిన 2 ఖర్జూరాలు తీసుకోవాలి. అలాగే యోగర్ట్ బౌల్ కోసం 4 నిండుగా టేబుల్ స్పూన్ల (180 గ్రాములు) హై ప్రోటీన్ గ్రీక్ యోగర్ట్, ముందుగా సిద్ధం చేసిన 1 టేబుల్ స్పూన్ కాఫీ చియా పుడ్డింగ్, క్యారమలైజ్డ్ ఖర్జూరాలు, 10 గ్రాముల డార్క్ చాక్లెట్ తురుము సిద్ధంగా ఉంచుకోవాలి. ముందుగా ఒక చిన్న గిన్నెలో చియా గింజలు, ఇన్‌స్టంట్ కాఫీ పొడి, రెండు టేబుల్ స్పూన్ల గ్రీక్ యోగర్ట్ వేసి బాగా కలపాలి. కాఫీ పూర్తిగా కలిసేలా చేసి, మూతపెట్టి కనీసం రెండు గంటలు లేదా రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచాలి. దీంతో చియా గింజలు విస్తరించి పుడ్డింగ్‌లా తయారవుతాయి.ఎలా చేయాలి..తర్వాత ఒక నాన్‌స్టిక్ పాన్‌లో తేనె, వెన్న వేసి వేడి చేయాలి. అందులో గింజలు తీసిన ఖర్జూరాలను వేసి సుమారు ఐదు నిమిషాలు రెండు వైపులా తిప్పుతూ వేయించాలి. అవి మెత్తగా మారి తేనె పాకం పూతలా పట్టే వరకు ఉడికించాలి. ఇప్పుడు ఒక సర్వింగ్ బౌల్‌లో మిగిలిన గ్రీక్ యోగర్ట్ వేసి, దానిపై ఒక టేబుల్ స్పూన్ కాఫీ చియా పుడ్డింగ్‌ను వేసి స్వల్పంగా కలపాలి. అనంతరం వేడిగా ఉన్న క్యారమలైజ్డ్ ఖర్జూరాలను యోగర్ట్‌పై అమర్చి, పై నుంచి డార్క్ చాక్లెట్ తురుము చల్లాలి. ఖర్జూరాల వేడి వల్ల చాక్లెట్ కొద్దిగా కరిగి మరింత రుచిని అందిస్తుంది. ఈ కాఫీ చియా యోగర్ట్ బౌల్‌ను ఉదయం అల్పాహారంగా, సాయంత్రం ఆరోగ్యకరమైన స్నాక్‌గా లేదా తీపి తినాలనిపించినప్పుడు పోషకవిలువలతో కూడిన డెజర్ట్‌గా ఆస్వాదించవచ్చు.

# రూ. 521 కోట్లతో కాజీపేట రైల్వే హబ్.. త్వరలోనే ఇంటర్‌సిటీ కోచ్‌ల కోసం ఐసీఎఫ్ టెండర్లు



**హైదరాబాద్ :** ముంబై, ఢిల్లీ, చెన్నై, బెంగళూరు వంటి దేశ ంలోని ప్రధాన నగరాల మధ్య నడిచే నెక్స్ట్ జనరే షన్ అత్యాధునిక ఇంటర్‌సిటీ ప్యాసింజర్ రైళ్లు త్వరలోనే తెలంగాణ రాష్ట్రం నుంచి పట్టాలెక్క బోతున్నాయి. ఇందుకు సంబ ంధించి చారిత్రాత్మక రైల్వే ఉత్పాదక కేంద్రంగా మారేందుకు కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ సర్వసిద్ధమవుతోంది. కాజీపేట కర్మాగారంలో సరికొత్త ఇంటర్‌సిటీ కోచ్‌ల తయారీ కోసం చెన్నైకి చెందిన ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ త్వరలోనే అంతర్జాతీయ టెండర్లను పిలవనుం ది. దాదాపు రూ. 521 కోట్ల భారీ అంచనా వ్యయంతో అత్యాధునిక సాంకేతికతతో నిర్మితవ ఎవుతున్న ఈ భారీ రైల్వే ఉత్పాదక కేంద్రం పనులు చివరి దశకు చేరుకున్నాయి. రానున్న కొద్ది నెలల్లోనే ఈ కర్మాగార నిర్మాణ పనులు పూర్తిగా పూర్తి కానున్నాయి.గరిష్ఠంగా గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా రూపొందించిన ఈ ఆధునిక రైళ్లను.. ప్రధానంగా 300 కిలోమీటర్ల లోపు ఉండే స్వల్ప, మధ్యస్థ దూర ప్రయాణాల కోసం ఉపయోగించనున్నారు. ఇవి పొరుగున ఉన్న పట్టణాలు, నగరాల మధ్య అత్యంత వేగవంత మైన, సౌకర్యవంతమైన కనెక్టివిటీని అందిస్తాం ఐ. రాబోయే ఐదేళ్ల కాలంలో కాజీపేట కేంద్రం గా దాదాపు 200 ఇంటర్‌సిటీ రైల్‌సెట్లను తయారు చేయాలని భారతీయ రైల్వే శాఖ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఇక్కడ వాణిజ్యప రమైన ఉత్పత్తి ప్రారంభమైన తర్వాత.. తదుపరి తరం ప్రయాణికుల రోలింగ్ స్టాక్ తయారీలో ఈ తెలంగాణ ఫ్యాక్టరీ దేశంలోనే అతిపెద్ద హబ్‌లలో ఒకటిగా అవతరించనుంది. కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో ఇప్పటికే 95 శాతం నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తయ్యాయని, ఈ ఏడాది చివరి నాటికి ఇక్కడ ఉత్పత్తి ప్రారంభమయ్యే అవకాశం ఉందని దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు. అంతేకాకుండా.. ఈ కర్మాగారంలోనే వందే భారత్ కోచ్‌లతో పాటు అన్ని రకాల ఆధునిక ప్రయాణికుల రైళ్లను తయారు చేసేందుకు వీలుగా ఫ్లెక్సిబుల్ డిజైన్‌ను రూపొందించినట్లు ఆయన వివరించారు.రోజూ ప్రయాణించే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారవేత్తల అవసరాలను తీర్చేలా, తక్కువ ఖర్చుతో కూడిన షటిల్ సర్వీసులుగా ఈ ట్రైన్లను రైల్వే శాఖ ప్రవేశపెట్టనుంది. ఈ రైళ్లలో ప్రయాణికుల కోసం అనేక రకాల అత్యాధునిక సదుపాయాలు కల్పించనున్నారు. ప్రతి రైలులో మొత్తం 20 కోచ్‌లు ఉంటాయి. వీటిలో ఆటోమేటిక్ ప్లగ్ డోర్లు, మెరుగైన వెంటిలేషన్ సిస్టమ్‌లు, ప్రమాదాల తీవ్రతను తట్టుకునేలా క్రాష్‌వర్తీ కోచ్ డిజైన్‌ను అమర్చనున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రతి కోచ్‌కు ఇరువైపులా రెండేసి చొప్పున బయో-టాయిలెట్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ కర్మాగారం ద్వారా స్థానికంగా దాదాపు 3 వేల మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

## ఇంకా దొరకని షాబాద్ నిందితుడి ఆచూకీ.. గాలిస్తున్న 12 బృందాలు




**రంగారెడ్డి జిల్లా, జులై 12 :** రంగారెడ్డి జిల్లా షాబా ద్‌లో ఆరుగురిని అత్యంత దారుణంగా హత్య చేసిన నిందితుడు రాజ్‌కుమార్ ఇంకా దొర కలేదు. అతని ఆచూకీ కోసం 12 బృందాలు ఏర్పాటు చేసి పోలీసులు గాలిస్తున్నా రు. ఇప్ప టివరకు రాజ్‌కుమార్ జాడ చిక్కలేదు. చేగూరు వద్ద తన కారును వదిలేసి తిమ్మాపూర్ రైల్వే ట్రాక్ మీదకు రాజ్‌కుమార్ వెళ్లాడు. ఎదురుగా ఓ రైలు వస్తున్న సమయ ంలో అతను తిరిగి కిందకు దిగాడు. ఆత్మ హత్యకు ధైర్యం చాలక పోవడంతో నిందితుడు తిరిగి కిందకు దిగినట్లు పోలీసులు తెలిపారు. అక్కడ నుంచి ఎక్కడికి వెళ్లాడన్నది సస్పెన్స్‌గా మారిందని పోలీసులు చెబుతున్నారు. చేగురు వద్ద తన కారులో డీజిల్ అయిపోవడంతో అక్కడే వదిలేసి వెళ్లిపోయాడు. ఇప్పటికే తిమ్మాపూర్ రైల్వేస్టేషన్‌తో పాటు వివిధ రైల్వేస్టేషన్లలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. బెంగళూరు హైవేతో పాటు శ్రీశైలం, ఇతర రాష్ట్రాల్లో కూడా అతని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నిందితుడి దగ్గర సుమారుగా డజనుకుపైగా సిమ్ కార్డులు, మూడు ఫోన్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. అవేమీ రాజ్‌కుమార్ వాడట్లేదని పోలీసుల విచారణలో వెల్లడైంది.

## హైదరాబాద్‌లో ఈగల్ ఫోర్స్ మెగా ఆపరేషన్




**హైదరాబాద్, జులై 12 :** హైదరాబాద్‌లో ఈగల్ ఫోర్స్ అధికారులు (ఆదివారం) మెగా ఆపరేషన్ నిర్వహించారు. ఓ బస్సులో గుట్టుగా గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ముఠా గుట్టురట్టు చేశారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సునే డ్రగ్స్ రవాణాకు స్మగ్లర్లు వినియోగించారు. డ్రైవర్, కండక్టర్, హెల్పర్ కుమ్మక్కై గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఒడిశాలో గంజాయి లోడ్ చేసి హైదరాబాద్‌కు బస్సు సిబ్బంది తీసుకువచ్చారు. కమీషన్ కోసం డ్రగ్స్ రవాణాకు డ్రైవర్, కండక్టర్, హెల్పర్ ఒప్పుకున్నట్లు ఈగల్ అధికారుల దర్యాప్తులో తేలింది.ఒడిశా నుంచి హైదరాబాద్‌కు 41 కిలోల గంజాయి రవాణా చేసినట్లు ఈగల్ అధికారులు తెలిపారు. డెలివరీకి ముందే అధికారులు మెరుపు దాడి చేశారు. డ్రైవర్, కండక్టర్,హెల్పర్ కలిసి గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు అధి కారుల విచారణలో వెల్లడైంది. నిందితుల నుంచి రూ.20.5 లక్షల విలువైన గంజాయి స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ రవాణా చేసిన బాబా భోలానాథ్ ట్రావెల్స్ బస్సును సీజ్ చేశారు. పట్టుబడ్డ నిందితుల నుంచి నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ రిసీ వర్‌తో పాటు మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. ప్రస్తుతం ముగ్గురు స్మగ్లర్లను అరెస్ట్ చేశారు. ప్రైవేట్ ట్రావె ల్స్‌ను డ్రగ్స్ మాఫియా అడ్డాగా పలు ముఠాలు మారుస్తున్నట్లు ఈగల్ అధికారులు పేర్కొన్నారు.

# షాబాద్ ఆరు హత్యల కేసు.. ఉన్మాది రాజ్ కుమార్ ఆత్మహత్య చేసుకున్నాడా..?

**రంగారెడ్డి జిల్లా:** షాబాద్‌ను వణికించిన ఆరుగురి వరుస హత్యల కేసులో నిందితుడు రాజ్‌కుమార్ ఆచూకీపై సస్పెన్స్ ఇంకా వీడలేదు. ఘోర హత్యాకాండకు పాల్పడిన అనంతరం నిందితుడు పరారవగా, అతడిని పట్టుకునేందుకు పోలీసులు దాదాపు 10 ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. హత్యలు చేసిన తర్వాత రాజ్‌కుమార్ తన తండ్రికి ఫోన్ చేసి తాను చనిపోతానని చెప్పినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. అయితే, నందిగామ సమీపంలో అతడి కారును స్వాధీనం చేసుకున్న పోలీసులు, మొబైల్ లొకేషన్ కూడా అక్కడే నిలిచిపోయినట్లు గుర్తించారు. కారును అక్కడే వదిలివేసిన రాజ్‌కుమార్ నందిగామ రైల్వే స్టేషన్ వైపు వెళ్లినట్లు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నిర్ధారణ అయింది. ప్రస్తుతం రైల్వే స్టేషన్‌లోని సీసీటీవీ దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న పోలీసులు.. అతడు ఆత్మహత్య చేసుకోలేదని, తప్పించుకోవ డానికి రైలు ఎక్కి పారిపోయాడనే స్పష్టతకు వచ్చారు.గతంలో బాలికను వేధించిన కేసులో



పోక్సో చట్టం కింద అరెస్ట్ అయిన రాజ్‌కుమా ర్.. జైలు నుండి విడుదలయ్యాక కక్ష పెంచుకు న్నాడు. శనివారం నేరుగా ఆ బాలిక ఇంటికి వెళ్లి ఆమెతో పాటు ఆమె తల్లి, నానమ్మలను అత్యంత దారుణంగా నరికి చంపి ాడు. అంతటితో ఆగకుండా.. భార్య, ఇద్దరు పిల్లలను సైతం దారుణంగా హతమార్చాడు. ఒకేసారి ఆరుగురిని పొట్టనబెట్టుకున్న ఈ దారుణ ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. కాగా, నిందితుడి నుంచి ప్రాణభయం ఉందని బాధితులు అనేకసార్లు మొరపెట్టుకున్నా స్థానిక పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ ఘోరం జరిగిందని మృతుల కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్ర ఆందోళనకు దిగారు. బాధితుల ఫిర్యాదులపై అలసత్వం వహించినందుకు గానూ షాబాద్ ఎస్సై రమేశ్‌ను ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి తక్షణమే సస్పెండ్ చేస్తూ శనివారం ఆదేశాలు జారీ చేశారు.నిందితుడు రాజ్‌కుమార్ గత ఏడాది కాలంగా సదరు మైనర్ బాలికను తీవ్రంగా వేధిస్తుండటంతో.. వారి కుటుంబం తమ రక్షణ కోసం ఇంటి ముందు సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసుకుంది. మే 16న బాలిక తల్లి ఫిర్యాదుతో పోక్సో కేసు నమోదు కాగా.. నిందితుడు అజ్ఞాతంలోకి వెళ్లాడు. జూన్ 12న ముందస్తు బెయిల్ వచ్చే వరకు పోలీసులు అతడిని పట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల జైలు నుండి వచ్చాక 'మీ అంతు చూస్తా' అని రాజ్‌కుమార్ బెదిరించగా.. ఆ విషయాన్ని కేసు దర్యాప్తు అధికారి అయిన ఎస్సై రమేశ్ దృష్టికి తీసుకెళ్లినా.. అతడే భయపడుతున్నాడు.. మీరేం కంగారు పడొద్దు అని తేలిగ్గా తీసిపడేశారని బాధితులు కన్నీరు మున్నీరవుతున్నారు. పోలీసుల ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం కారణంగానే ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురితో పాటు నిందితుడి కుటుంబం కూడా బలవ్వాల్సి వచ్చిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సిరిసిల్లలో జానకమ్మ బాల్యం - మానేరు వాగులో ఆటలు, పాటలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా :** వాసులు గర్వంగా చెప్పు కొనేలా ఎస్ జానకి బాల్యం సిరిసిల్లతో ముడి పడి ఉంది. ఆమె చిన్నతనంలో 6 ఏళ్ల పాటు పట్టణంలో ఉన్నారు. జానకి తండ్రి శ్రీరామ మూర్తి తెలుగు ఉపాధ్యాయుడిగా, ఆయుర్వేద వైద్యుడిగా సేవలందించారు. ఆ సమయంలో వారు వేంకటేశ్వర ఆలయం సమీపంలో తిమ్మ య్యగారి బంగ్లాలో అద్దెకు ఉండేవారు. అక్కడ ఉన్నన్ని రోజులు స్థానిక నేత కుటుంబాలతో సన్నిహితంగా మెలిగేవారు. చుట్టు పక్కల వారితో కలిసి మానేరు వాగులో పాటలు పాడుతూ, ఆటలు ఆడుకున్న సందర్భాలను జానకి పలుమార్లు, పలు వేదికలపై గుర్తు చేసుకున్నారు. అంతేకాదు వేములవాడకు ఎడ్ల బండిపై వెళ్లి సినిమాలు చూసివచ్చినట్లు చెప్పేవారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలోనూ పలు సందర్భాల్లో పాటలు పాడినట్లు తెలిపారు. సినీ రంగంలో విశేష గుర్తింపు పొందిన తర్వాత కూడా ఆమె వేములవాడను సందర్శించారు. స్వ స్థలం ఏపీ : ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జల్లా రేపల్లె తాలూకా పల్లపట్లలో 1938 ఏప్రిల్ 23న



జానకి జన్మించారు. ఆమె కుటుంబానికి సంగీత నేపథ్యం లేదు. కేవలం ఆసక్తితోనే తన చిన్నాన్న సూచనతో సంగీత పాఠాలు నేర్చుకున్నారు జానకి. 19 ఏళ్ల వయసులో తమిళ చిత్రం 'విధియిన్ విలయట్టు' చిత్రంలో టి.చలపతిరావు సంగీతంలో గాయనిగా రంగ ప్రవేశం చేశారు. 2017లో ఇకపై పాటలు పాడబోనని అధికారికంగా ప్రకటించే నాటికి మొత్తం 48 వేల గీతాలను పాడారు. భారతీయ భాషలే కాకుండా జపనీస్, జర్మన్, ఆంగ్ల, ఫ్రెంచ్, సింహళ భాషల్లోనూ పాటలు పాడిన ఘనత జానకికే సొంతం.అవార్డులు రావడానికి కారణం ఆయనే : జానకి పాటలంటే ఆమె భర్త వి.రామ్‌ప్రసాద్‌కు అంతులేని విశ్వాసం. 1956లో జానకితో వివాహానికి ముందే ఏవీఎం స్టూడియోకు వస్తూ వెళ్తుండే రామ్‌ప్రసాద్, జానకిపై తొలి చూపులోనే మనసు పారేసుకున్నారట. తన తండ్రితో చెప్పి జానకికి ఏవీఎం స్టూడియోలో మంచి అవకాశాలు దక్కేలా చేసిన రామ్‌ప్రసాద్, ఆపై ఆమె సినీ ప్రయాణానికి ఓ చుక్కానిలా మారారు. జానకి పాడే ప్రతి పాటను దగ్గరుండి పరిశీలించే వారు. స్టూడియోల్లోనూ వెంటే ఉంటూ సలహాలిచ్చేవారు. నేను ప్రస్తుతం ఇన్నేసి అవార్డులు పొందానంటే అందుకు రాము చూపిన శ్రద్ధే కారణమని తన భర్త గురించి జానకి చెప్పేవారు. పాటల్లో మిమిక్రీ చేసిన ఘనత జానకికే సొంతం. పసిబాలుడు మొదలుకుని మధ్య వయసు, పండు ముసలి గొంతుకలను కూడా తన స్వరంతో పలికించగలిగిన జానకి దక్షిణ భారత గానకోకిలగా ఖ్యాతి గడించారు.నైటింగేల్ ఆఫ్ సౌత్ సినిమా : 2013లో తనకొచ్చిన వార్తలో నిలిచారు. ఈ అవార్డుల్లో దక్షిణ భారత భారతీయ చిత్ర పరిశ్రమ 'నైటింగేల్ ఆఫ్ సౌత్ సినిమా 'అని పిలిచినా జానకి అన్ని అంటే పద్మభూషణ్ అవార్డు వచ్చిన నాడే 'నేను పద్మభూషణ్' ఏంటని భారత ప్రభుత్వాన్ని నేరుగా ప్రశ్నించారు. బహుశా ఉత్తర భారతదేశంలో పుట్టి ఉంటే ఎప్పుడో భారతరత్న అయి ఉండేదానినంటూ తన ప్రతిభపై అంతులేని విశ్వాసాన్ని ప్రదర్శించారు.

## ప్రాజెక్టులపై చిత్తశుద్ధి ఉంటే చర్చకు సిద్ధమా



**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టు పై ముఖ్య మంత్రి, మంత్రులు అవగాహన లేకుండా మూ ర్ఖంగా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ నాయ కుడు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆరోపిం చారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కన్నెపల్లి పంపు( హౌస్ నుంచి నీళు వదిలితే రాష్ట్రాన్ని కరువు బారి నుంచి కాపాడుకోవచ్చని హితవు పలికారు.ప్రాజెక్టులపై, రైతులపై చిత్తశుద్ధి ఉంటే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. గంధమళ్ళ, బస్వాపూర్ నుంచి మొదలుపెట్టి కొండపోచమ్మ, మల్లన్న సాగర్, అప్పర్ మానేర్, మిడ్ మానేర్, అన్నపూర్ణ, రంగనాయక్ సాగర్, సుందిళ్ల, ఎస్సారెస్పీ, అన్నారం బ్యారేజీ నీళ్లు మొత్తం తీసుకుపోయి గోదావరిలో ఒక్కదగ్గర పోసినా కూడా భద్రాచలానికి ఏమీ కాదని పేర్కొన్నారు. నీటిని స్టోరేజీ చేస్తే భద్రాచలం మునిగిపోతుం దని చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వాదనలను తిప్పికొట్టారు. ఇప్పటికైనా జ్ఞానం తెచ్చుకొని వెంటనే కన్నెపల్లి పంప్ హౌస్ ప్రారంభించాలని సూచించారు. సూపర్ ఎల్ నినో ప్రభావంతో రానున్న రెండు సంవత్సరాల వరకు తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఎదురయ్యే అవకాశముండడంతో రిటైర్డ్ ఇం జనీర్లు కన్నెపల్లి పంపు హౌజ్ నుంచి నీళ్లు విడు దల చేయవచ్చని సలహాలిస్తే వారిని జైలులో వేస్తానని అనడం శోచనీయమని పేర్కొన్నారు.

## యాదగిరిగుట్టలో భక్తుల కోలాహలం.



**యాదగిరిగుట్ట, జూలై12 :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తుల కోలాహలం నెలకొన్నది. ఆదివారం సెలవు దినంతోపాటు వరుస సెలవులు రావడంతో స్వామివారిని దర్శించుకు నేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.ధర్మ దర్శనానికి మూడు గంటల సమయం పడుతుందని భక్తులు తెలిపారు. స్వామివారి నిత్యపూజలు కొనసాగుతున్నాయి. స్వామి వారి కల్యాణ ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొండపైకి వాహనాలు అధిక సంఖ్యలో రావడంతో కొండ కిందే వాహనాలను నిలిపివేశారు.

# సీఎం వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ మహాధర్నా

**కోదాడ :** రాష్ట్రంలో అత్యున్నత సీఎం పదవుల్లో ఉండి జుగుప్సకర వ్యాఖ్యలు చేస్తున్న రేవంత్ రెడ్డి ని తక్షణమే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం కోదాడ బస్టాండ్ ఎదుట ప్రధాన రహదారిపై మహాధర్నా నిర్వహించారు. రేవంత్ హఠావో.. తెలంగాణ బచావో అంటూ నినాదాలు చేశా రుఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్ల య్య యాదవ్ మాట్లాడుతూ 14 సంవత్సరాలు అలుపెరగని పోరాటం చేసి సబ్బండ వర్గాలను ఏకం చేసి రాష్ట్రాన్ని సాధించిన మహానేత కేసీఆర్ ను, ఉద్యమ నేతలు హరీష్ రావు, కేటీఆర్‌ను దుర్భాషలాడిన రేవంత్ రెడ్డి నాలుక కోసి కారం పెడితేనే పాప పరిహారం అవుతు దని స్పష్టం చేశారు. రాష్ట్రం అన్ని రంగాలలో అధోగతిపాలై కుక్కలు చింపిన విస్తరిలా తయారైందని అన్నారు.ఎన్నికలలో ప్రజలకు



ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఇదేమిటని ప్రశ్నించిన ప్రతి వర్గాన్ని వీధి రౌడీలా బెదిరి స్తున్నారని విమర్శించారు. వర్షాభావంతో సాగు నీరు అందనీ పరిస్థితిలో అన్నదాతలు గగ్గోలు పెడుతుంటే కాళేశ్వరంలో నీరు ఉన్నా అందిం చని సైకో ముఖ్యమంత్రని విమర్శించారు. కరువు నేపథ్యంలో కాళేశ్వరం నుంచి సాగునీరు విడుదల చేయవచ్చని విశ్రాంత ఇంజనీర్ల సంఘం బాధ్యులు స్పష్టం చేస్తే వారిని బొక్కలో వేయాలని, థర్డ్ డిగ్రీ ట్రీట్మెంట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి మతిభ్రమించి మాట్లాడుతున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.రాష్ట్రంలో పోలీ సుల ఇష్ట రాజ్యం నడుస్తుందని, శాంతిభద్రతలు కరువయ్యాయని ఆరోపించారు. ముఖ్యమం త్రిగా కేసీఆర్ సాగునీరు అందించి కోటి ఎకరాలను సస్యశ్యామలం చేస్తే, నేడు రైతుల ద్రోహి రేవంత్ రెడ్డి నీటిని సముద్రం పాలు చేస్తున్నారని మండిపడ్డారు. అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఉద్యమ నేత కేసిఆర్ కు క్షమాపణ చెప్పకపోతే తెలంగాణ, ఆంధ్ర సరిహద్దు కోదాడ నుంచే ఉద్యమాన్ని షురూచేస్తామన్నా రు.ఈ ధర్నాలో మండల పట్టణ బాధ్యులు రమేష్, అజయ్ కుమార్, ప్రదీప్, శివాజీ, రామాచారి తాళ్లూరు శ్రీను, నర్సిరెడ్డి, ఆంజనేయులు, శీల సైదులు, ఏలూరు వెంకటేశ్వర్లు, యుగంధర్ రెడ్డి, అప్పారావు, ఎస్.కె నయీమ్, చీమ నరేష్, తుమ్మలపల్లి భాస్కర్, కరీముల్లా బాబా, అబ్బు ఉపేందర్ గౌడ్, చలిగంటి వెంకట్, భాగ్యమ్మ,బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
RNI - TELTEL/2023/87644
సోమవారం, జూలై 13, 2026



# టీమిండియా బౌలర్లను ఉతికేసిన బ్రూక్,బట్లర్




: ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదో ఆఖరి టీ20 మ్యాచ్‌లో భారత బౌలర్లకు ఇంగ్లీష్ బ్యాటర్లు చుక్కలు చూపించారు. సౌతాంప్టన్‌లోని ది రోజ్ బౌల్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఓపెనర్ జోస్ బట్లర్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. భారత బౌలర్లపై సిక్సర్లు, ఫోర్లతో దండయాత్ర చేశాడు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు పెద్దగా ప్రభావం చూపని బట్లర్.. కీలకమైన ఆఖరి మ్యాచ్‌లో మాత్రం విశ్వరూపం చూపించారు. టాస్ గెలిచి మొదట ఫీల్డింగ్ ఎంచుకున్న భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నిర్ణయాన్ని తలకిందులు చేస్తూ ఇంగ్లండ్ బ్యాటర్లు మొదటి నుంచే బౌండరీల వేట సాగించారు.టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌కు ప్రారంభంలోనే ఓపెనర్ ఫిల్ సాల్ట్ (6) వికెట్ పడగొట్టి ప్రసిద్ధ్ కృష్ణ మంచి బ్రేక్‌త్రూ ఇచ్చాడు. సాల్ట్ ఇచ్చిన క్యాచ్‌ను సూర్యాన్ష్ షెడ్గే అద్భుతంగా అందుకున్నాడు. అయితే ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ హ్యారీ బ్రూక్‌తో కలిసి జోస్ బట్లర్ ఇన్నింగ్స్‌ను పూర్తిగా మార్చేశాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు ఏకంగా 233 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ క్రమంలోనే బట్లర్ కేవలం 51 బంతుల్లోనే తన సెంచరీ మార్కును అందుకున్నాడు. అవుట్ అయ్యే సమయానికి బట్లర్ 64 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్సర్ల సాయంతో 131 పరుగుల విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. మరోవైపు కెప్టెన్ హ్యారీ బ్రూక్ కూడా కేవలం 19 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని భారత్‌కు కోలుకోలేని దెబ్బ తీశాడు. మొత్తంగా తాను ఈ మ్యాచులో 95 పరుగులు సాధించి సెంచరీ మిస్ చేసుకున్నాడు.భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ మాత్రమే 4 ఓవర్లలో 33 రన్స్ ఇచ్చి కొంతవరకు కట్టడి చేయగలిగాడు. మిగిలిన బౌలర్లందరినీ ఇంగ్లండ్ బ్యాటర్లు బెంబేలెత్తించారు. అక్షర్ పటేల్ వేసిన ఓ ఓవర్లో బ్రూక్ రెండు సిక్సర్లు, ఒక ఫోర్‌తో 25 పరుగులు రాబట్టగా.. సూర్యాన్ష్ షెడ్గే ఓవర్లో 24 పరుగులు వచ్చాయి. అయితే ఇన్నింగ్స్ 19వ ఓవర్ వేసిన శివమ్ దూబే ఓవర్ మ్యాచ్‌లోనే అత్యంత ఆసక్తికరంగా మారింది. ఆ ఓవర్లో 6, 6, 4, ఔ, ఔ, 6 చొప్పున ఏకంగా 22 పరుగులు వచ్చాయి. కాకపోతే, ఇదే ఓవర్లో దూబే సెంచరీ హీరో జోస్ బట్లర్‌ను శ్రేయస్ అయ్యర్ క్యాచ్ ద్వారా అవుట్ చేయడమే కాకుండా.. ఆ తర్వాతి బంతికే జాకబ్ బెథెల్‌ను డకౌట్‌గా వెనక్కి పంపడం విశేషం.ఈ మ్యాచ్‌లో భారత ఫీల్డింగ్ వైఫల్యాలు మరోసారి స్పష్టంగా కనిపించాయి. ప్రిన్స్ యాదవ్ వేసిన ఇన్నింగ్స్ 6వ ఓవర్లో శివమ్ దూబే అత్యంత సులువైన క్యాచ్‌ను వదిలేసి హ్యారీ బ్రూక్‌కు లైఫ్ ఇచ్చాడు. ఆ తర్వాత బట్లర్ ఇచ్చిన క్యాచ్‌ను సూర్యాన్ష్ షెడ్గే కూడా నేలపాలు చేశాడు. ఈ అందివచ్చిన అవకాశాలను వాడుకున్న ఇంగ్లండ్ బ్యాటర్లు చివరకు నిర్ణీత 20 ఓవర్లు ముగిసేసరికి 3 వికెట్ల నష్టానికి 257 పరుగుల భారీ స్కోరును బోర్డుపై ఉంచారు. ఒకవేళ భారత్ ఈ మ్యాచ్‌లో విజయం సాధించి పరువు నిలుపుకోవాలంటే టీమిండియా బ్యాటర్లు కూడా ఇదే రేంజ్‌లో భారీ హిట్టింగ్‌తో విరుచుకుపడాల్సి ఉంటుంది.

# బట్లర్, బ్రూక్ విధ్వంసం- ఐదో టీ20లోనూ భారత్ ఓటమి




ఇంగ్లాండ్‌తో ఐదో టీ20లోనూ టీమ్‌ఇండియా తీరు మారలేదు. ఈ మ్యాచ్?లో కూడా భారత్ ఓడిపోయింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 258 పరుగుల భారీ ఛేదనలో ఓవర్లన్నీ ఆడిన 8 వికెట్లు కోల్పోయి 201 రన్స్? మాత్రమే చేసింది. ఫలితంగా 56 పరుగుల తేడాతో ఇంగ్లాండ్ విజయం సాధించింది. ఛేజింగ్?లో ఇషాన్ కిషన్ (56), తిలక్ వర్మ (53) మాత్రమే చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడారు. బ్యాటర్లు మరోసారి విఫలమయ్యారు. ఇంగ్లాండ్ బౌలర్లలో శామ్ కరన్ 3, ఆదిల్ రషీద్ 2, ఆర్చర్, టంగ్, డాసన్ తలో 1 వికెట్ పడగొట్టారు.తాజా విజయంతో ఇంగ్లాండ్ సొంత గడ్డపై ఐదు మ్యాచ్?ల టీ20 సిరీస్?ను 4- 0తో దక్కించుకుంది. తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అవ్వగా, ఆ తర్వాత వరుసగా జరిగిన నాలుగు టీ20ల్లో ఆతిథ్య ఇంగ్లాండ్ నెగ్గింది. అలాగే 2026 టీ20 వరల్డ్?కప్ తర్వాత భారత్ వరుసగా రెండో టీ20 సిరీస్? కోల్పోవడం గమనార్హం. పొట్టి కప్పు ఫైనల్ తర్వాత టీమ్‌ఇండియా ఆడిన ఏడు టీ20ల్లో ఏ అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 257 పరుగుల భారీ స్కోర్ చేసింది. జాస్ బట్లర్ (131), హ్యారీ బ్రూక్ (95 నాటౌట్) చెలరేగిపోయారు భారత బౌలర్లలో శివమ్ దూబే 2, ప్రసిద్ధ్ కృష్ణ 1 వికెట్ దక్కించుకున్నారు.

# లండన్ వేటకు కింగ్ కోహ్లీ రెడీ



ఐపీఎల్ 2026 సీజన్ ముగింపు దశలో గాయపడి క్రికెట్ అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేసిన రికార్డుల రారాజు విరాట్ కోహ్లీ, తాజాగా బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరిగిన కీలకమైన ఫిట్‌నెస్ పరీక్షలో విజయం సాధించాడు. దీంతో వచ్చే నెలలో ఇంగ్లాండ్ గడ్డపై జరగబోయే వన్డే సిరీస్‌లో అతడు బరిలోకి దిగడం ఖాయమైంది.అభిమానుల్లో జోష్.. గాయం నుంచి కోలుకున్న రారాజు..రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఐపీఎల్ ఆడుతున్న సమయంలో విరాట్ కోహ్లీకి తొడకండరాల గాయం (హ్యామ్‌స్ట్రింగ్) అయింది. ఈ గాయం కారణంగానే అతడు ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన వన్డే సిరీస్‌కు కూడా దూరమయ్యాడు. అయితే, ఇంగ్లాండ్ టూర్ కోసం ప్రకటించిన 15 మంది సభ్యుల భారత జట్టులో కోహ్లీ పేరును చేర్చినప్పటికీ, అతడి ఎంపిక అనేది ఫిట్‌నెస్ నిరూపించుకోవడంపైనే ఆధారపడి ఉంటుందని బోర్డు స్పష్టం చేసింది. తాజాగా సోమవారం జరిగిన ఈ ఫిట్‌నెస్ పరీక్షను కింగ్ కోహ్లీ విజయవంతంగా పూర్తి చేయడంతో సెలెక్టర్లతో పాటు కోట్లాది మంది అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.మూడో నంబర్‌లో కింగ్ రీఎంట్రీ.. మారనున్న సమీకరణాలు.విరాట్ కోహ్లీ ఫిట్‌నెస్ సాధించడంతో ఇంగ్లాండ్ వన్డే సిరీస్‌లో భారత టాప్ ఆర్డర్ అత్యంత పటిష్టంగా మారనుంది. భారత క్రికెట్ బోర్డు వర్గాల సమాచారం ప్రకారం.. ఇంగ్లాండ్‌పై టాప్ ఆర్డర్‌లో ఎటువంటి ప్రయోగాలు ఉండవు. కెప్టెన్ శుబ్‌మన్ గిల్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మలు ఓపెనర్లుగా ఇన్నింగ్స్ ప్రారంభిస్తుండగా, విరాట్ కోహ్లీ తన సంప్రదాయ మూడో స్థానంలో బ్యాటింగ్‌కు రానున్నాడు. కోహ్లీ జట్టులోకి రావడంతో, గత సిరీస్‌లో అతడి స్థానంలో ఆడి శతకం బాదిన యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు ఈ సిరీస్‌లో చోటు దక్కలేదు.15 వేల పరుగుల మైలురాయిపై కన్ను..!ఈ ఇంగ్లాండ్ వన్డే సిరీస్ విరాట్ కోహ్లీ కెరీర్‌లో మరో అద్భుతమైన మైలురాయికి వేదిక కానుంది. వన్డే క్రికెట్ చరిత్రలో 15,000 పరుగుల మార్కును అందుకోవడానికి కోహ్లీ కేవలం 203 పరుగుల దూరంలో ఉన్నాడు. ప్రస్తుతమున్న ఫామ్ ప్రకారం మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లోనే కింగ్ కోహ్లీ ఈ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. జూలై 14

# ఆషాడంలో బంగారం ధర పెరుగుతుందా? తగ్గుతుందా..?



ఆషాడ మాసం ప్రారంభం కానుంది. ప్రస్తుతం బంగారం, వెండి ధరలు ఊగిసలాడుతున్నాయి. గతంలో పరుగులు పెట్టిన బంగారం, వెండి ధరలు క్రమంగా దిగి వస్తున్నాయి. అయితే గత నాలుగైదు రోజుల నుంచి బంగారం, వెండి ధరలు పెద్దగా దిగడం లేదు.. పెద్దగా తగ్గడం లేదు. స్వల్ప మార్పులతో కొనసగుతున్నాయి. తాజాగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది. అయితే నిన్న ఒక్క రోజు బంగారం ధర రూ.500 వరకు తగ్గుముఖం పట్టింది. అదే వెండి ధర రూ.500 వరకు తగ్గింది. తాజాగా జూలై 12 దేశంలోని ప్రధాన నగరాల్లో ధరల వివరాలు తెలుసుకుందాం. .హైదరరాబాద్ -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.విజయవాడ -24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.ఢిల్లీ- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,480 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,450 వద్ద కొనసాగుతోంది.ముంబై -24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.చెన్నై - 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,45,090 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,33,000 వద్ద కొనసాగుతోంది.బెంగళూరు -24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.కోల్‌కతా -24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.కేరళ -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.ఇక వెండి విషయానికొస్తే.. హైదరాబాద్, చెన్నై, చెన్నైలలో కిలో వెండి ధర రూ.2,40,000 వద్ద కొనసాగుతుండగా, ఢిల్లీ, ముంబై, బెంగళూరు సహా ఇతర నగరాల్లో రూ.2,35,000 వద్ద ట్రేడవుతోంది. వెండి ధర నిన్న ఒక్క రోజే 5000 రూపాయల వరకు దిగి వచ్చింది.సాధారణంగా లోకల్ సెంటిమెంట్ ఆధారంగా చూసినట్లయితే బంగారం ధరలు ఆషాడంలో తగ్గుతాయని చాలామంది భావిస్తూ ఉంటారు. దీనికి ఒక ప్రధానమైన కారణం ఉంది ఎందుకంటే ఆషాడమాసంలో పెళ్లిళ్లు శుభకార్యాలు జరగవు. ముఖ్యంగా ఆషాడ మాసంలో బంగారు ఆభరణాల షాపింగ్ కూడా చేసేందుకు చాలా మంది ఆసక్తి చూపించరు. దీన్ని దృష్టిలో ఉంచుకొని బంగారు దుకాణాల

# పీఎఫ్ వడ్డీ అకౌంట్లోకి వచ్చేసింది.





ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు కేంద్రం గుడ్ న్యూస్ తెలిపింది. పీఎప్ వడ్డీ జమ చేయడం ప్రారంభించింది. ఇప్పటికే చాలామంది ఖాతాల్లోకి వడ్డీ నగదు వచ్చేసింది. జూలై 15 లోపు అందరి ఖాతాల్లో జమ చేయనున్నట్లు ఈపీఎఫ్ఓ వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరానికి 8.25 శాతం వడ్డీ ప్రకటించింది. ఇప్పుడు దాని ప్రకారం జమ చేస్తోంది. సుమారు రూ.1.44 లక్షల కోట్లకు పైగా వార్షిక వడ్డీని ఆటోమేటిక్‌గా ప్రాసెస్ చేసి, ఆ తర్వాత ఫీల్డ్ అథారిటీలచే ధృవీకరించి సభ్యుల ఖాతాలకు పీఎఫ్ సంస్థ జమ చేస్తోంది. అయితే మీకు వడ్డీ పడిందా.. లేదా అనేది ఎలా చెక్ చేసుకోవాలో చూద్దాం.యూఏఎన్ పోర్టల్ ద్వారా ఎలా చెక్ చేసుకోవాలి..నెంబర్, పాస్‌వర్డ్, క్యాప్చా ఉపయోగించి సైన్ ఇన్ చేయండి-మీ ఆధార్ లింక్డ్ ఫోన్ నంబర్‌కు వచ్చిన ఓటీపీని నమోదు చేయండి.
-సంబంధిత కంపెనీ ×ఐని ఎంచుకోండి.
-“పాస్‌బుక్‌ను వీక్షించండి” పై క్లిక్ చేయండి
పడిందనేది చెక్ చేసుకోవచ్చుఉమాంగ్ యాప్ ద్వారా చెక్ చేసుకోవడం ఎలా..-గూగుల్ ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ నుండి ఉమాంగ్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి-ఆ తర్వాత యాప్‌ను తెరిచి సెర్చ్‌లో ఈపీఎఫ్ఓ అని సెర్చ్ చేయండి
-ఈపీఎఫ్‌వో సేవలను ఎంచుకోండి
-అనంతరం పాస్‌బుక్ ఆప్షన్‌పై క్లిక్ చేయండి
- నెంబర్ ఎంటర్ చేసి మొబైల్‌కు పంపిన ఓటీపీని నమోదు చేసింది-అనంతరం యజమాని ఖాతాను ఎంచుకోండి-అక్కడ పీఎఫ్ బ్యాలెన్స్‌లో వడ్డీని చెక్ చేసుకోవచ్చుమిస్డ్ కాల్ నంబర్ ద్వారా తెలుసుకోవడం ఎలా..
-మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుండి 9966044425 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వండి-రెండు రింగుల తర్వాత కాల్ ఆటోమేటిక్‌గా డిస్‌కనెక్ట్ అవుతుంది

# లోన్లు తీసుకునేవారికి ఆర్బీఐ సడెన్ షాక్.. అమల్లోకి రానున్న కఠిన రూల్స్..




మీ క్రెడిట్ స్కోర్ 730 కంటే తక్కువగా ఉందా..? అయితే మీకు లోన్లు రావడం ఇక కష్టం కావొచ్చు. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కఠిన నిబంధనలను అమల్లోకి తీస్నుకురానుంది. ఎక్స్‌పెక్టెడ్ క్రెడిట్ లాస్ పేరుతో కొత్త రూల్స్‌ను ఆర్బీఐ ప్రవేశపెట్టేందుకు సిద్దమైంది. వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచిఈ కొత్త నిబంధనలను అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త నియమాలతో 730 కంటే సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న వారికి రుణాలు ఇచ్చే విషయంలో బ్యాంకులకు మరింత కఠి నిబంధనలు విధించారు. దీంతో క్రెడిట్ హిస్టరీ సరిగ్గా లేకపోయినా, తక్కువగా ఉన్నా రుణ దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే ప్రమాదం తక్కువగా ఉంటుంది.సిబిల్ తక్కువుంటే రుణం కష్టమేఎక్స్‌పెక్టెడ్ క్రెడిట్ లాస్ (ఈసీఎల్) డైరెక్షన్-2026 ఫ్రేమ్‌వర్క్‌ను ఆర్బీఐ వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి తీసుకురానుంది. ఇది బ్యాంకింగ్ రంగంలో ఒక కీలకమైన సంస్కరణగా చెప్పవచ్చు. ఈ సంస్కరణల ప్రకారం 730 కంటే తక్కువ సిబిల్ స్కోర్ ఉన్నవారు రుణాలు పొందే విషయంలో కఠినమైన పరిశీలనను ఎదుర్కొంటారు. అధిక వడ్డీ రేట్లు, అదనపు పూచీకత్తు సమర్పించడం వంటి సమస్యలు రావొచ్చు. దేశంలోని రుణ దరఖాస్తుదారులలో 62 శాతం మంది ఈ వర్గంలో ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రస్తుత వ్యవస్థ ప్రకారం బ్యాంకులు రుణ డిఫాల్ట్‌లు జరిగిన తర్వాతే స్పందిస్తున్నాయి. కొత్త నిబంధనల ప్రకారం బ్యాంకులు భవిష్యత్ డేటాను ఉపయోగించి రుణగ్రహీత రిస్క్‌ను నిరంతరం అంచనా వేస్తాయి. ఈఎంఐ ఆలస్యంగా చేయడం, అస్థిరమైన ఆదాయ సరళి, క్రెడిట్ వినియోగంలో ఆకస్మిక పెరుగుదల వంటి వాటిని పరిగణలోకి తీసుకుని పూర్తిగా రుణ దరఖాస్తులు తిరస్కరించవచ్చు.రానున్న రోజుల్లో కష్టమే
కొత్త రూల్స్ వల్ల 730 కంటే ఎక్కువ సిబిల్ స్కోర్ ఉన్న సుమారు 7 కోట్ల ప్రీమియం కస్టమర్లకు బ్యాంకులు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాయి. వీరికి బహుమతులు అందించడంతో పాటు పోటీతత్వంతో కూడిన ఆర్థిక ఉత్పత్తుల పూర్తి శ్రేణితో సేవలు అందిస్తారు. మిగతా అందరికీ రుణం అందటం కష్టంగా మారవచ్చు. అయితే సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులు, స్టెప్-అప్ లోన్ ఉత్పత్తులు, సూక్ష్మ రుణ మార్గాలు వంటి వాటిని తక్కువ క్రెడిట్ స్కోర్ ఉన్నవారి కోసం అందుబాటులో ఉంచను న్నారు. ప్రతిని పరిగణలోకి తీసుకుని పూర్తిగా రుణ దరఖాస్తులు తిరస్కరించవచ్చు.రానున్న రోజుల్లో కష్టమేకొత్త రూల్స్ వల్ల 730 కరస్తుతం బ్యాంకులు సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్నా తమకు నమ్మకమైన కస్టమర్‌గా ఎక్కువ కాలం పాటు కొనసాగుతుంటే రుణాలు చేస్తున్నాయి. కానీ రానున్న రోజుల్లో ఈ విధా నంలో రుణాలు పొందటం కష్టం కావొచ్చు. ఆర్బీఐ నియమాలు అందుకు అనుమతించవు.



## ఉదయం లేవగానే ముఖానికి ఉమ్మి రాస్తా..

సినీరంగంలో హీరోహీరోయిన్స్ తమ లుక్స్, ఫిట్నెస్ పై ఎంతో శ్రద్ధ తీసుకుంటారు. ముఖ్యంగా సీనియర్ తారలు ఇప్పుడు వర్కవుట్స్ పై ఫోకస్ పెట్టారు. ఇదిలా ఉంటే.. సినిమా ఇండస్ట్రీలో మోస్ట్ గ్లామరస్ అండ్ ఫ్లాలెస్ స్కిన్ ఉన్న హీరోయిన్లలో మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ఒకరు. తెలుగులో ఈ అమ్మడుకు ఉన్న క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. నార్త్ నుంచి సౌత్ వరకు దాదాపు అందరు అగ్ర హీరోల సరసన నటించిన ఈ ముద్దుగుమ్మ... ఇప్పుడు ఓటీటీల్లో ఎక్కువగా వెబ్ సిరీస్ చేస్తుంది. అంతేకాకుండా అటు యాడ్స్ ద్వారా బిజీగా ఉంటుంది. అయితే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి దశాబ్దాలు దాటిన ఈ అమ్మడు అందం ఏమాత్రం తగ్గడం లేదు. ఇప్పటికీ కుర్ర భామలకు పోటీగా ఫిట్నెస్, లుక్స్ మెయింటైన్ చేస్తుది. అయితే ఈ అమ్మడు అందం వెనుక ఉన్న రహస్యం ఏంటా అని అభిమానులు ఎప్పుడూ ఆరా తీస్తూనే ఉంటారు. అయితే తాజాగా తమన్నా తన స్కిన్ కేర్ రొటీన్‌కు సంబంధించి రివీల్ చేసిన ఒక ఇంట్రెస్టింగ్ అండ్ షాకింగ్ న్యూస్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది.ముఖంపై వచ్చే పింపుల్స్ (మొటిమలు), మచ్చలను తగ్గించుకోవడానికి తమన్నా ఎవరూ ఊహించని ఒక వింత చిట్కాను పాటిస్తుందట. అదేంటంటే.. ఆమె తన ముఖ రక్షణ కోసం సొంత లాలాజలాన్ని (ఉమ్మి) ఫేస్‌పై అప్లై చేస్తుందట! వినడానికి కొంచెం వింతగా ఉన్నా ఇది నిజం. సహజంగా ఉదయాన్నే నిద్ర లేవగానే నోట్లో ఉండే లాలాజలంలో ఎన్నో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయని నమ్ముతారు. ముఖంపై మొటిమలు ప్రారంభ దశలో ఉన్నప్పుడు, రాత్రి పడుకునే ముందు లేదా ఉదయాన్నే లాలాజలాన్ని ఆ పింపుల్స్‌పై రాస్తే అవి త్వరగా తగ్గిపోతాయని కొందరి అభిప్రాయం. ఇప్పుడు తమన్నా కూడా ఇదే ప్రాచీన, సహజసిద్ధమైన పద్ధతిని ఫాలో అవుతూ తన చర్మాన్ని మొటిమల బారి నుంచి కాపాడుకుంటున్నట్లు సమాచారం.సాధారణంగా సెలబ్రిటీలు అనగానే వేలకు వేలు ఖరీదు చేసే బ్యూటీ ప్రొడక్ట్స్, కెమికల్ ట్రీట్‌మెంట్స్

## జానకమ్మ చివరి కోరిక అదే..




లెజెండరీ గాయని ఎస్. జానకి గారి మృతితో సినీరంగంలో విషాదచాయలు అలుముకున్నాయి. కొన్నిరోజుల క్రితం ఆమె కొడుకును కోల్పోయారు. దీంతో తీవ్ర మానసిక క్షోభకు గురయ్యారు. మరోవైపు వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆమె.. శనివారం సాయంత్రం మైసూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఉండగా గుండెపోటు వచ్చింది. దీంతో తుదిశ్వాస విడిచారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఎస్ జానకి గారు మాట్లాడుతూ... తన జీవితంలోని వివిధ కోణాలను, వ్యక్తిగత నమ్మకాలను, ఆధ్యాత్మిక అన్వేషణను, సంగీత ప్రపంచంపై తన లోతైన ఆలోచనలను పంచుకున్నారు. ఆమె కట్టు, బొట్టు విషయంలో తీసుకున్న నిర్ణయాలపై ప్రశ్నించగా, తన ప్రియమైన వ్యక్తిని కోల్పోయిన తర్వాత రంగు చీరలు, జరీతో కూడిన వస్త్రాలు ధరించడం మానేసినట్లు తెలిపారు. అప్పటి నుండి కేవలం తెలుపు రంగు వస్త్రాలనే ధరిస్తున్నట్లు, సిల్క్ చీరలు కూడా కట్టడం లేదని చెప్పారు. అలాగే, గతంలో తాను పెద్ద బొట్టు పెట్టుకునేదాన్నని, దానికి ఒక విలువ ఉండేదని, అయితే ప్రస్తుతం బొట్టు పెట్టుకోవడానికి ఇష్టపడటం లేదని, తను లేనప్పుడు దానికి విలువ లేదని ఆమె భావిస్తున్నారని వివరించారు.జానకి గారికి ఈ వయసులో ఉన్న కోరికల గురించి అడగగా, తనకు ఏ కోరికలు లేవని, నిండైన జీవితాన్ని చూశానని తెలిపారు. అయితే, "నేను ఎవరు?" అని తెలుసుకోవాలనే ఆకాంక్ష మాత్రమే తనకు మిగిలిందని ఆమె స్పష్టం చేశారు. ప్రతి మనిషి తెలుసుకోవాల్సింది ఇదేనని, మనం ఈ దేహం కాదని, మనలో ఉండే పరమాత్మను తెలుసుకోవాలని ఆమె తెలిపారు. ఈ దేహం ఒక కారణంతో వస్తుందని, కానీ నిజమైన మన అస్తిత్వం పరమాత్మలోనే ఉందని ఆమె విశ్వసించారు. ఈ జ్ఞానం లభిస్తే ఇంక జీవించాల్సిన అవసరం ఉండదని, అది తెలిసే వరకు ఈ దేహాన్ని కాపాడమని ప్రార్థించాలన్నారు. ఈ ఆధ్యాత్మిక ప్రయాణాన్ని ఆలస్యం చేయకుండా ప్రతి మనిషి

## లెనిన్?లో భాగ్యశ్రీ అక్క పాత్రలో నటించిన ఈ అమ్మాయి ఎవరో తెలుసా..



అక్కినేని అఖిల్ హీరోగా వచ్చిన లేటెస్ట్ మూవీ 'లెనిన్' బాక్సాఫీస్ వద్ద థియేటర్లలో సూపర్ రన్ అవుతోంది. ఈ సినిమాలో అఖిల్ పర్ఫార్మెన్స్, హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. మొదటి రోజే ఈ చిత్రం రూ.16.7 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి బాక్సాఫీస్ వద్ద దుమ్మురేపుతోంది. ఇక ఇప్పుడు శనివారం, ఆదివారాల్లో ఈ మూవీ కలెక్షన్స్ మరింత పెరిగే ఛాన్స్ ఉందని అంటున్నారు సినీవిశ్లేషకులు. చాలా కాలం తర్వాత అఖిల్ ఖాతాలో మొదటి సారి సాలిడ్ హిట్ పడింది. శనివారం ఈ మూవీ సక్సెస్ మీట్ నిర్వహించింది చిత్రయూనిట్. అయితే, ఈ సినిమాలో హీరోయిన్ భాగ్యశ్రీ కంటే ఎక్కువగా అందరి దృష్టిని ఆకర్షిస్తూ, కథను ఊహించని మలుపులు తిప్పిన ఒక కీలక పాత్ర ఉంది. అదే హీరోయిన్ అక్క 'వైదేహి' క్యారెక్టర్.సినిమా చూసి థియేటర్ల నుంచి బయటకు వస్తున్న ఆడియన్స్ అంతా.. ఆ వైదేహి పాత్రలో నటించిన అమ్మాయి ఎవరబ్బా అని గూగుల్‌లో తెగ వెతికేస్తున్నారు. ఎందుకంటే ఆ క్యారెక్టర్‌తో సినిమాలో వచ్చే రెండు పెద్ద ట్విస్టులు ప్రేక్షకులను షాకు గురిచేస్తున్నాయి. దీంతో ఈ అమ్మడు గురించి తెలుసుకోవడానికి తెగ ప్రయత్నిస్తున్నారు మేకర్స్. ఇంతకీ ఈ వైదేహి పాత్రలో నటించిన బ్యూటీ ఎవరో తెలుసా. ఆమె మరెవరో కాదు.. పక్కా తెలంగాణ్యాయి శ్రావణి కృష్ణవేణి రెడ్డి గుంతటిల్లు. శ్రావణి కెరీర్ తొలినాళ్లలో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ, పలు షార్ట్ ఫిల్మ్స్ ద్వారా తన టాలెంట్ నిరూపించుకుంది. ఒకవైపు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూనే, సినిమాపై ఉన్న ప్యాషన్‌తో ఆడిషన్స్ ఇస్తూ అవకాశాల కోసం ప్రయత్నించింది. ఈ క్రమంలోనే గతేడాది విడుదలైన 'లవ్ రెడ్డి' సినిమాలో హీరోయిన్‌గా నటించి, తన ఎమోషనల్ యాక్టింగ్‌తో విమర్శకుల ప్రశంసలు అందుకుంది.ఇప్పుడు 'లెనిన్' సినిమాలో కేవలం హీరోయిన్ అక్కగానే కాకుండా, కథను మలుపు తిప్పే అత్యంత ప్రాధాన్యత ఉన్న పాత్రలో అద్భుతంగా నటించి మెప్పించింది. ఈ సినిమాతో పాటు ప్రస్తుతం కిరణ్ అబ్బవరం నిర్మిస్తున్న 'గువ్వల చెరువు ఘాట్'

## క్షణ క్షణం ఉత్కంఠ.. జనాలు తెగ చూస్తున్న సైకలాజికల్ థ్రిల్లర్..



ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఒక యాక్షన్ థ్రిల్లర్ డ్రామా తెగ వైరలవుతుంది. ఆ సినిమా పేరు అనలి. ఈ మూవీ ప్రస్తుతం ట్రెండింగ్‌లో నిలుస్తోంది. ఒక తల్లి తన బిడ్డను రక్షించుకోవడానికి పడే తపన, చేసే పోరాటమే ఈ సినిమా ముఖ్య కథాంశం. థ్రిల్లర్ జోనర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులకు ఈ చిత్రం ఒక విభిన్నమైన అనుభూతిని అందిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఈ కథ సాగుతుంది.'జాన్సి' అనే ఒక సామాన్యమైన మహిళ, ఆమె ఎనిమిదేళ్ల చిన్నారి ఒక ఊహించని ప్రమాదకరమైన పరిస్థితిలో చిక్కుకుంటారు. ఒక భయంకరమైన రాత్రి వేళ ముగ్గురు క్రూరమైన వ్యక్తులు వారిని వేటాడుతుంటారు. ఆ ముగ్గురు హంతకుల బారి నుంచి తన బిడ్డను కాపాడుకోవడానికి ఆ తల్లి ఎలాంటి సాహసాలు చేసింది? తన తెలివితేటలు, మనోధైర్యంతో ఆ రాత్రిని ఎలా దాటగలిగింది? అనేదే సినిమా. సింధియా లూర్దే (జంబవ్ణుఖు రాకీబతీంవ) ప్రధాన పాత్ర అయిన జాన్సిగా అద్భుతమైన నటనను కనబరిచారు. ఒకవైపు భయం, మరోవైపు బిడ్డను రక్షించుకోవాలనే పట్టుదలను ఆమె తన నటనతో పండించారు.'జాన్సి' అనే ఒక సామాన్యమైన మహిళ, ఆమె ఎనిమిదేళ్ల చిన్నారి ఒక ఊహించని ప్రమాదకరమైన పరిస్థితిలో చిక్కుకుంటారు. ఒక భయంకరమైన రాత్రి వేళ ముగ్గురు క్రూరమైన వ్యక్తులు వారిని వేటాడుతుంటారు. ఆ ముగ్గురు హంతకుల బారి నుంచి తన బిడ్డను కాపాడుకోవడానికి ఆ తల్లి ఎలాంటి సాహసాలు చేసింది? తన తెలివితేటలు, మనోధైర్యంతో ఆ రాత్రిని ఎలా దాటగలిగింది? అనేదే సినిమా. సింధియా లూర్దే (జంబవ్ణుఖు రాకీబతీంవ) ప్రధాన పాత్ర అయిన జాన్సిగా అద్భుతమైన నటనను కనబరిచారు. ఒకవైపు భయం, మరోవైపు బిడ్డను రక్షించుకోవాలనే పట్టుదలను ఆమె తన నటనతో పండించారు.నెగెటివ్ పాత్రల్లో కబీర్ దుహాన్ సింగ్, శక్తి వాసు (ఞఘున్యీఱ ఃబుబ) తమ నటనతో మెప్పించారు. దినేష్ దేవా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుంది. సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కథకు మరింత బలాన్ని చేకూర్చాయి. సర్వైవల్ థ్రిల్లర్ సినిమాలకు ఉండే క్రేజ్ దృష్ట్యా, ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఈ మూవీ మంచి వీక్షక ఆదరణను సొంతం చేసుకుంది. హిందీ, తమిళ వెర్షన్లతో పాటు దక్షిణాది ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ ప్రస్తుతం టాప్ ట్రెండింగ్ సినిమాల్లో ఒకటిగా నిలిచిందినెగెటివ్ పాత్రల్లో కబీర్ దుహాన్ సింగ్, శక్తి వాసు (ఞఘున్యీఱ ఃబుబ) తమ నటనతో మెప్పించారు. దినేష్ దేవా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుంది. సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కథకు మరింత బలాన్ని చేకూర్చాయి. సర్వైవల్ థ్రిల్లర్ సినిమాలకు ఉండే క్రేజ్ దృష్ట్యా, ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఈ మూవీ మంచి వీక్షక ఆదరణను సొంతం చేసుకుంది. హిందీ, తమిళ వెర్షన్లతో పాటు దక్షిణాది ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ ప్రస్తుతం టాప్ ట్రెండింగ్ సినిమాల్లో ఒకటిగా నిలిచింది

## అయ్యగారే నెంబర్ వన్

అక్కినేని అఖిల్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ లెనిన్. డైరెక్టర్ మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో అఖిల్ సరసన భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా నటించింది. శుక్రవారం జూలై 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ మూవీ ఉదయం నుంచే పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది. ఈ క్రేజీ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ సినిమాను చూసేందుకు ఆడియన్స్ తెగ ఆసక్తి చూపిస్తున్నారు. ఇక మొదటి రోజే ఈ సినిమాకు ఊహించని స్థాయిలో కలెక్షన్స్ వచ్చాయి. తాజాగా ఈ మూవీ బాక్సాఫీస్ లెక్కలు అధికారికంగా ప్రకటించారు మేకర్స్. సినిమాకు వస్తున్న రెస్పాన్స్ గురించి చెబుతూ.. చిత్ర నిర్మాణ సంస్థ లెనిన్ మూవీ వరల్డ్ వైడ్ కలెక్షన్స్ అధికారిక పోస్టర్ రిలీజ్ చేసింది.లెనిన్ సినిమా మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.16.7 కోట్ల గ్రాస్ వసూళ్లు రాబట్టింది. అఖిల్ కెరీర్ లోనే ఎంట్రీ ఇచ్చి పదేళ్లు పూర్తైనా ఇప్పటివరకు సరైన హిట్టు పడలేదనే వెలితిని ఈ సినిమా తుడిచేసింది. సినిమా ప్రారంభం నుంచే అఖిల్ పర్ఫార్మెన్స్, స్క్రీన్ ప్లే ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ చిత్రానికి జూనియర్ ఎన్టీఆర్ వాయిస్ ఓవర్, ఇంటర్వెల్ ట్విస్టులు ప్రేక్షకులను అద్భుతంగా మెప్పిస్తున్నాయి. ఇక ఇప్పుడు రెండవ శనివారం, ఆదివారం కావడంతో ఈ సినిమా వసూళ్లు మరింత పెరగడం ఖాయమని తెలుస్తోంది. ముఖ్యంగా ఈచిత్రానికి ప్రధాన బలం స్క్రీన్ ప్లే అని సినీ విశ్లేషకులు అంటున్నారు. పక్కా మాస్ ఎలిమెంట్స్, స్క్రీన్ ప్లేతో విమర్శకులను మెప్పించాడు డైరెక్టర్ మురళీ కిషోర్ అబ్బూరి. ప్రస్తుతం ఈ మూవీ థియేటర్లలో దూసుకుపోతుంది.




## 50 ఏళ్ల వయసులోనూ పాతికేళ్ల కుర్రాడిలా..



షూటింగ్స్ లేనప్పుడు ఆయన రోజువారీ జీవితం ఎలా ఉంటుంది, ఆయన ఫిట్నెస్ వెనుక ఉన్న రహస్యాలు ఏమిటో ఒక ఇంటర్వ్యూలో ఆయనే స్వయంగా పంచుకున్నారు. సుమంత్ తనకు ఉదయం వేళలంటే చాలా ఇష్టమని, తాను 'మార్నింగ్ పర్సన్' అని చెప్పారు. షూటింగ్ లేని రోజుల్లో ఉదయం 6:30 నుండి 7:30 గంటల మధ్యలో నిద్ర లేస్తారు. నిద్ర లేవగానే ఆయన చేసే మొదటి పని తనకోసం తానే స్వయంగా రెండు కప్పుల టీ తయారు చేసుకోవడం. ఆ టీలో పాలు, చక్కెర చాలా తక్కువగా ఉండేలా చూసుకుంటారు.టీ కప్పుతో తన ఇంటి తోటలోకి వెళ్లి, ఎలాంటి ఆలోచనలు లేకుండా ప్రశాంతంగా మొక్కలను, ఆకులను చూస్తూ దాదాపు రెండు గంటల సమయం గడుపుతారు. కోవిడ్ లాక్‌డౌన్ సమయం నుండి ఆయనకు ఈ గార్డెనింగ్ హాబీగా మారిందని, ఇది తన తాతగారైన అక్కినేని నాగేశ్వరరావు గారి నుండి వచ్చి ఉండవచ్చని సుమంత్ గుర్తుచేసుకున్నారు.టీ కప్పుతో తన ఇంటి తోటలోకి వెళ్లి, ఎలాంటి ఆలోచనలు లేకుండా ప్రశాంతంగా మొక్కలను, ఆకులను చూస్తూ దాదాపు రెండు గంటల సమయం గడుపుతారు. కోవిడ్ లాక్‌డౌన్ సమయం నుండి ఆయనకు ఈ గార్డెనింగ్ హాబీగా మారిందని, ఇది తన తాతగారైన అక్కినేని నాగేశ్వరరావు గారి నుండి వచ్చి ఉండవచ్చని సుమంత్ గుర్తుచేసుకున్నారు.ఉదయం ప్రశాంతత తర్వాత సుమంత్ ప్రతిరోజూ క్రమం తప్పకుండా రెండు గంటల పాటు జిమ్‌లో వర్కవుట్ చేస్తారు. ఈ వర్కవుట్ సమయంలో బోర్ కొట్టకుండా వెయిట్స్ లిఫ్ట్ చేస్తూనే ఏదైనా సినిమా, షో లేదా పాడ్‌కాస్ట్ వినడం ఆయనకు అలవాటు. ఇక ఆహారం విషయానికి వస్తే, సుమంత్ హోమ్ ఫుడ్ (ఇంటి వంట) తినడానికే ఇష్టపడతారు.ఉదయం ప్రశాంతత తర్వాత సుమంత్ ప్రతిరోజూ క్రమం తప్పకుండా రెండు గంటల పాటు జిమ్‌లో వర్కవుట్ చేస్తారు. ఈ వర్కవుట్ సమయంలో బోర్ కొట్టకుండా వెయిట్స్ లిఫ్ట్ చేస్తూనే ఏదైనా సినిమా, షో లేదా పాడ్‌కాస్ట్ వినడం ఆయనకు అలవాటు. ఇక ఆహారం